


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 26 జూలై 2025

పేజీలు 16



నోరు తెరిస్తే అక్క చెల్లెమ్మ అంటూ అవే అబద్ధాలు

జీఎస్టీ, సేల్స్ టాక్స్ చెల్లింపులో గోల్మాల్



రాత్రిళ్ళు మంత్రపు గంట శబ్దాలు భయం భయంగా స్థానికులు

- మేకలు, కోళ్లు అమ్మోరి తల్లులకు బలిస్తూ రక్తార్పణం
- ప్రశ్నిస్తే సొంత ఇంటి యాజమానికి కూడా బెదిరింపులా?
- ఆస్తులు లేవంటూనే నకిలీ పత్రాలతో చనిపోయిన వారి స్థలాలు హాంఫట్!
- కాబోయే ఎమ్మెల్యే నంటూ అందరి సహకారం ఉందంటూ పైపైకి బీరాలు
- పొరపాటున ఆ క్షుద్ర పూజలు చూస్తే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అవుట్
- ముఖ్య అధికారులు పాలకులు స్పందించాలంటున్న పలువురు బాధితులు




బ్రాండ్ ఈ స్థలం ఎవరిదో చెప్పవా

# మెరవణా.. బ్రాండ్ బజావో!

బ్రాండ్.. బ్రాండ్.. బ్రాండ్.. కాదు ఆయన పేరు మెరవణ.. అక్కా చెల్లెమ్మ అంటూ అబద్దాలు చెప్పడంలో బ్రాండ్ బజావో. తప్పు తప్పే అంటూనే రాత్రి అయితే చాలు మంత్రపు గంట శబ్దాలు, హాహాకారాలతో రకరకాల అమ్మవార్ల విగ్రహాలు ప్రతిష్టించుకుని నోరులేని మేకలు కోళ్లు గొర్రెలను అడ్డంగా బలిస్తూ రక్తార్పణలతో చేయకూడని పూజలు కాదు.. కాదు.. క్షుద్ర పూజలు.

అనంతపురం, మేజర్ న్యూస్

03



## జిఎస్టీ పన్నుల వసూలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి..

### జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..

శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: జిఎస్టీ పన్నుల వసూలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల ని ఇందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని వాణిజ్య పన్నుల శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ హేమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పన్ను దారుల నుండి జిఎస్టీ సక్రమంగా వసూలు చేయడానికి సంబంధిత శాఖాధికారులు కృషి చేయాలన్నారు. ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ నుంచి టాక్స్ పరిధిలోకి రాకుండా ఉన్న సంస్థలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,ఒక వేళ టాక్స్ పరిధిలోకి వచ్చినట్లయితే వసూలు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ షేరింగ్ విధానాన్ని పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. డీఫాల్టర్స్ బ్యాంక్ అటాచ్మెంట్ విషయంలో,

మిగతా 2లో



ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు,

## వరుడి తండ్రిని చెట్టుకు కట్టేసి కొట్టిన వధువు తల్లిదండ్రులు..

జిల్లా ఎస్పీ నీ ఆశ్రయించిన ప్రేమ జంట

04

## టీచర్..!! చీటర్..?

పాఠాలు పక్కనపెట్టి.. చీటీల పాటలు...

సివిల్ కోడ్‌కు వ్యతిరేకంగా వడ్డీల వ్యాపారం...

త్వరలోనే కనుమరుగు కానున్న ఆ రవి ఎవరు..?

04



## అన్ని చెరువులకు నీరు ఇవ్వాలన్నదే మా లక్ష్యం

- హంద్రీనీవా గురించి మాట్లాడే హక్కు జగన్ రెడ్డికి లేదు
- టీడీపీ హయాంలో రూ.11,535 కోట్ల ఖర్చు చేశారన్న పరిటాల సునీత
- శివపురంలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- రానున్న నాలుగేళ్లలో రాప్తాడు అభివృద్ధి చూస్తారన్న సునీత

రాప్తాడు మేజర్ న్యూస్ : హంద్రీనీవాతో పాటు రాయలసీమలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శుక్రవారం కనగానపల్లి మండలం కె.ఎన్.పాళ్యం పంచాయతీ శివపురం గ్రామం లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇప్పటి వరకు ఎంత అభివృద్ధి చేశాం.. ఎన్ని సంక్షేమ పథకాలు అందించామన్న వివరాలతో ఇంటింటికీ వెళ్లారు. ప్రతి ఇంటి వద్ద సాదరంగా స్వాగతం పలుకుతూ.. తమకు పథకాలు అందాయన్న సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించారు. అలాగే కనగానపల్లి మండలంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి గురించి ఎమ్మెల్యే సునీత వివరించారు.

మిగతా 2లో



## డ్రగ్స్ గంజాయిపై ఉక్కుపాదం..

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ..

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో మాదకద్ర వ్యాల నియంత్రణకు ప్రతి శాఖ సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్‌సిఓఆర్‌డి ( నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ మాట్లాడుత.. మాదక ద్రవ్యాల వినియోగించడం వల్ల జరిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టవల సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డ్రగ్స్, గంజాయి తదితర మాదకద్రవ్యాల నియంత్రణ కోసం ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాలకు సంబంధించి గంజాయి సాగు లాంటివి ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని

మిగతా 3లో

## జీఎస్టీ పన్నుల వసూలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి..

» మొదటి పేజీ తరువాయి

లీడ్ బ్యాంక్‌తో పాటు ఇతర బ్యాంకులకు కూడా రిజిస్ట్రేషన్ డేటాబేస్ యాక్సెస్ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపుల ముందు టాక్స్ డిడక్షన్ తప్పనిసరిగా అమలు చేసి రెవెన్యూ లోటును నివారించాలన్నారు. అన్ని ప్రొఫెషనల్ సర్వీసుల సంస్థలు, విద్యా సంస్థలు, ఇంజినీరింగ్/మెడికల్ ప్రొఫెషనల్స్ జీఎస్టీకి తప్పనిసరిగా నమోదు కావాల్సిందిగా ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో జీఎస్టీ రిజిస్టర్డ్ వార్డుల సమాచారం సేకరించి, పన్నులు విధించే ప్రక్రియను బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలో పన్నుల వసూలు పెంపునకు సంబంధిత శాఖలు, బ్యాంకులు, స్థానిక సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్థిరాస్తుల గుర్తింపు, బకాయిల వసూళ్ల సందర్భంలో ఆస్తులను జప్తు చేయడంలో రెవెన్యూ శాఖ, పన్నులు ఎగవేస్తున్న నకిలీ పన్ను చెల్లింపుదారుల గుర్తింపు, కేసుల నమోదు, ఎన్డిపిఎస్ కేసులలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసు శాఖ, మైనింగ్ లైసెన్సులు మంజూరు చేసే ముందు జీఎస్టీ రిజిస్ట్రేషన్ ధృవీకరణ లైసెన్సుల పునరుద్ధరణ సందర్భంలో వాణిజ్య పన్నుల శాఖ నుండి "బకాయిలు లేవు" సర్టిఫికెట్లు పొందేందుకు నిబంధన విధించడం, వాణిజ్య పన్నుల శాఖ మైనింగ్ శాఖతో కలిపి సంయుక్త తనిఖీలు నిర్వహించడంలో మైనింగ్, జియాలజీ శాఖ, వాహన యజమానుల నుండి ప్రొఫెషన్ ట్యాక్స్ వసూళ్లలో రవాణా శాఖాధికారులు తమ సంపూర్ణ సహకారాన్ని వాణిజ్య పన్నుల శాఖాధికారులకు అందించి పన్నుల వసూలులో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమీషనర్ అనంతపురం, హిందూపురం, ధర్మవరం భాస్కర వల్లి, సుధాకర్ రెడ్డి, చందు, ఎల్డిఎం రమణ కుమార్, డిటివో కరుణ సాగర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన వై రామ్మోహన్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : స్థానిక మండల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వై. రామ్మోహన్ కు ఎస్ఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు కర్నూల్ రేంజ్ పోలీస్ అధికారులు ఉత్తర్వులు మేరకు ఆయనను తిరుపతి ఎస్ఐ గా నియమించడం జరిగింది. ఈ నేపథ్యంలో మండలంలోని ఉన్న వివిధ పార్టీ నాయకులు, సహచర సిబ్బంది, మండల ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన విధులు నిర్వహిస్తున్న స్టేషన్లో ప్రజల పట్ల మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారిగా వై రామ్మోహన్ గుర్తింపు పొందారు. ఎస్సైగా పదోన్నతి పొందిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు...

## జీడిపల్లి రిజర్వాయర్ కు కృష్ణా జలాలు చేరుతున్నాయి...

### గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - తహసిల్దార్ అనిల్ కుమార్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మాల్యాల నుండి రాగులపాడు పంప్ హౌస్ నుండి గురువారం నుండి మండల పరిధిలోని జీడిపల్లి రిజర్వాయర్ కు కృష్ణా జలాలు చేరుతుండడంతో ఆయా గ్రామ ప్రజలు చిన్నారులు సైతం అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయర్ కు కృష్ణా జలాలు చేరుకుండడంతో రిజర్వాయర్ వద్ద ఉన్న గేట్లు దగ్గర గాని రిజర్వాయర్ నందు ఈత కొట్టడానికి చేపలు పట్టేవారికి వెళ్లకూడదని తెలిపారు. ఇందులో భాగంగా జీడిపల్లి రామ సాగరం నివాసముండే ఇల్లు వద్దకు రిజర్వాయర్ నీరు వస్తే లేదా ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే గ్రామ రెవెన్యూ అధికారికి లేదా తహసిల్దార్ కు సమాచారం అందించాలని తెలిపారు.

## నేడు నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా గణపతి పూజతో ప్రారంభమై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని వారి కోరారు.

## అన్ని చెరువులకు నీరు ఇవ్వాలన్నదే లక్ష్యం

» మొదటి పేజీ తరువాయి

ఇంకా రానున్న నాలుగేళ్లలో ఏం చేస్తామన్నది చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి ఏడాదిలోనే అన్ని హామీలు నెరవేర్చిన ప్రభుత్వం ఇది అన్నారు. అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి మరో 20రోజుల్లోపు అమలవుతాయన్నారు. రైతులకు అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ఖరీఫ్ సీజన్ లోనే వారి ఖాతాల్లో డబ్బు వేస్తున్నట్టు చెప్పారు. తల్లికి వందనం ఇంకా కొందరికి అందలేదని చెబుతున్నారని.. వారందరి వివరాలు ఇప్పటికే ప్రభుత్వం తీసుకుందని.. వారికి కూడా త్వరలోనే డబ్బు జమ అవుతుందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నుంచి జిల్లాకు ఇప్పటికే నీరు చేరిందని.. గతం కన్నా ఎక్కువగా ఈ ఏడాది రాప్తాడు నియోజకవర్గానికి నీరు తీసుకునే అవకాశం ఉందన్నారు. అయితే వైసీపీ నాయకులు మాత్రం హంద్రీనీవా విషయంలో ఈ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. అసలు హంద్రీనీవా ప్రాజెక్టు ఎక్కువ భాగం టీడీపీ అధికారంలో ఉండగానే జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ఫేజ్-1, ఫేజ్-2కు కలిపి రూ.13,635 కోట్లకు పరిపాలనా అనుమతులు ఇచ్చారన్నారు. రూ.11,535 కోట్ల వరకు టీడీపీ ప్రభుత్వంలోనే హంద్రీనీవాకు ఖర్చు చేశారన్నారు.

2014-19లో హంద్రీ నీవా ప్రాజెక్టుకు రూ.4,182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేశారన్నారు. కాలువ విస్తీర్ణాన్ని 10 మీటర్ల నుంచి 16.5 మీటర్ల వెడల్పు చేసి.. 40 టీఎంసీల నీరు తరలించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. 2019-24లో జగన్ రెడ్డి 5 ఏళ్లల్లో రూ.515.78 కోట్లు మాత్రమే హంద్రీనీవాకు ఖర్చు చేశారన్నారు. రాయలసీమ బిడ్డని అని చెప్పుకొని సీమకే అన్యాయం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏడాదిలోనే హంద్రీనీవా ఫేజ్1, ఫేజ్ 2 కి రూ.3873 కోట్లు ఖర్చు చేశామన్నారు. కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు నీటి సామర్థ్యం పెరిగిందన్నారు. దీని ద్వారా వీలైనంత ఎక్కువ నీరు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈసారి కచ్చితంగా రాప్తాడు నియోజవర్గంలో అన్ని చెరువులకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల



కళాశాల ప్రాంగణంలో నిరసన



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాలలో శుక్రవారం రాత్రి విద్యార్థులు నిరసనకు దిగారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించడం లేదంటూ నిరసనకు దిగారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించిన మాజీ ప్రిన్సిపల్ విద్యార్థుల పొట్ట కొట్టి దమ్మి వార్డెన్ ను అడ్డుగా పెట్టి కోట్ల రూపాయలను చేతులు మారినట్లుగా భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయనను ఇక్కడి నుంచి బదిలీ చేశారు. కానీ ఆయన బదిలీ అయినప్పటికీ ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారంలో ఆయనే కీలకంగా వ్యవహరిస్తూ ఇక్కడి సిబ్బందితో పూర్తిస్థాయిలో వ్యవహారాన్ని నడుపుతున్నట్లుగా తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా ఆయా వర్గాలకు సంబంధించిన వారిని కూడా ఇందులో కీలకంగా వ్యవహరిస్తూ వారికి నెలవారి మామూళ్లను అందజేస్తూ మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్కు సంబంధించి ఫీజుల గోల్మాల్ వ్యవహారం తేలకమునుపే ఎలాంటి అనుమతి లేకుండా విద్యార్థులు చెల్లించే ఫీజులను పెంచేందుకు వ్యవహారాన్ని నిర్వహించారు. దీంతో ఒక్కసారిగా కోపానికి గురైన మెడికల్ కళాశాలలోని హాస్టల్ విద్యార్థులు కళాశాల ప్రాంగణానికి చేరుకొని తీవ్రంగా నిరసన తెలిపేందుకు వచ్చారు. దీంతో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో భారీ సంఖ్యలో విద్యార్థులు చేరుకోవడంతో అక్కడ గందరగోల పరిస్థితి నెలకొంది.

### మద్యం మత్తులో విద్యార్థులు

ప్రభుత్వ మెడికల్ కళాశాల మెడిసిన్ విద్యను అభ్యసించే విద్యార్థులు సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు సమాజం పట్ల పూర్తి అవగాహనతో ఉండాల్సిన భవిష్యత్తు తరాల వైద్య విద్యార్థులు పూర్తిగా మద్యం మత్తులో కళాశాల ప్రాంగణంలో ఇష్టానుసారమైన వ్యవహారంతో సమాజమే తలదించుకునే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఏకంగా శుక్రవారం రాత్రి మద్యం మత్తులో ఉన్న సదరు విద్యార్థులు పత్రికా విలేకరులను కూడా దూషిస్తూ వారిపై దాడికి యత్నించారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా మరోసారి సంచలనంగా మారనుంది.. సదరు విద్యార్థుల వ్యవహారంపై తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటికి సంబంధించి ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజార్చి వ్యవహరించిన అధికార యంత్రాంగం కూడా వారికి వత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంలో ఉన్న ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.

## అన్నిదానాల్లో కంటే... అన్నదానం గొప్పది : ఎస్సై సురేష్



గుత్తి, మేజర్ న్యూస్ : అన్ని దానాల్లో కన్న అన్నదానం ఎంతో గొప్పదని ఎస్ఐ సురేష్ అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాతృమూర్తి శారదమ్మ, గుమ్మనూరు నారాయణ స్వామి సతీమణి త్రివేణి జ్ఞాపకార్థం మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన లక్ష్మణ్ రావు శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అయన తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో సూపరింటెండెంట్ యల్లప్ప అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, మండల కన్వీనర్ బర్థివలి, నాయకులు పాల్గొని గర్భవతులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులకు అన్నదానం చేయడం గొప్పదని వారిని అభినందించారు. గర్భిణీలకు అన్నదానం చేయడంతో తల్లి బిడ్డ కు పౌష్టికాహారం అందించడమన్నారు. ఇలా ప్రతి శుక్రవారం గర్భవతులకు ఉచితంగా అన్నదానం చేసేందుకు దాతలు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నదానం చేసిన లక్ష్మణ్ రావుకు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, శ్రీపురం సర్పంచ్ లింగమయ్య, తిరుపాల్ నరశిం హులు, నాయకులు ప్రసాద్, కోనంకి కృష్ణ, లాయర్ సోమశేఖర్, బాషాతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల ఆధ్వర్యంలో రీ కాల్ మేనిఫెస్టో కార్యక్రమం



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయలచెరువు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపమున కాలనీలలో శుక్రవారం మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు తలారి నాగేష్ ఆధ్వర్యంలో తెదేపా రీ కాల్ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో తెదేపా నాయకుడు, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరిన్ని ఆకర్షణీయ పథకాలు అమలు తీరు, మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకువెళ్లి ఆ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్నాయా, ప్రజలకు అందుతున్నాయా అని వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకట్రామిరెడ్డి, యాడికి బాలా రమేష్ బాబు, సీనియర్ నాయకులు నగరూరు బ్రహ్మానందరెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పెద్దపేట లక్ష్మీదేవమ్మ, పుప్పాల సుదర్శన్, బోయరెడ్డి పల్లి, మారుతీ కుమార్, రామకృష్ణ, చింతలయ పల్లి మల్లికార్జున, కమలపాడు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల ఎంపికకు గ్రామ సభ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో పేదరికంలో ఉన్న కుటుంబ వివరాలను సేకరించి వారిలో ఎంపికైన బంగారు కుటుంబాలకు తోడ్పాటు అందించే స్థాయిలో ఉన్న మార్గదర్శులను గుర్తించి, వారి సహకారంతో సమాజంలో పేదరికం లేకుండా చేసేందుకు ప్రభుత్వం పీ4 అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామంలో బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో గ్రామస్తులకు పీ4 కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి, వారికి అవసరమైన తోడ్పాటు అందించడమే ప్రభుత్వ లక్ష్మన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న మార్గదర్శులను గుర్తించి వారి సహకారంతో నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు గుర్తు చేశారు. గ్రామంలో 42



మంది నిరుపేదలను గుర్తించి, ఇందులో కనీసం 10బంగారు కుటుంబాలను ఎంపిక చేసి, వారికి అవసరమైన తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తామని సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల వెంకటేశులు, డిజిటల్ అసిస్టెంట్ అహ్మద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహమ్మద్ భాషా, తెదేపా నాయకులు దేవినేని రాధాకృష్ణ, దేవినేని రణధీర్, సురేష్ బాబు, భాస్కర్, నరసింహులు, ఆనంద్, అమరేష్, హనుమంతు, రామచంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెరవణా.. బ్రాండ్ బజావో !!

▸▸ మొదటి పేజీ తరువాయి



అన్నీ తెలిసిన అందరికీ తెలిసిన ఉన్నతంగా అధికార పాలకులకు ఫిర్యాదులు అందినా ఆయన పట్ల ఎందుకంత ప్రేమో అంతు పట్టడం లేదంటున్నారు ఆ ఇంటి యాజమాని, స్థానికులు. ఇప్పటికే మీ అందరికీ అర్థమై ఉంటుంది ఆయన ఎవరో ఆయన ఎక్కడ ఉంటారో..

**నోరు తెరిస్తే అక్కా చెల్లెమ్మ అంటూనే అబద్ధాలు**

తనకు అనంతపురం పరిధిలో సొంత ఇల్లు కూడా లేదని ఒక్క సెంటు స్థలం కూడా లేదని, అక్కా చెల్లెమ్మలకు సేవ చేసుకోవడానికే ఓ నాలుగైదు బట్టల దుకాణాలను స్థాపించి సరసమైన ధరలకు నాణ్యమైన దుస్తులు అందిస్తున్నానని, అది కూడా రోజుకు ఒక పూట మాత్రమే తింటూ ఏదో నిజంగానే ఆడపడుచులను ఉద్ధరిస్తున్నట్టుగా సొంత ఓ యూట్యూబ్ ఛానల్ లో ప్రసారాలు చేసుకుంటూ నోటికి వచ్చిన కారుకూతలు కూస్తూ అడ్డమైన పనులు చేస్తున్నాడు అనడానికి ఇదొక ఉదాహరణగా అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మేజర్ న్యూస్ కు సమాచారం అందుతోంది. రాచానపల్లి పంచాయతీ, రాచానపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 216/2 లో ఓ 36 సెంట్లు మన మెరవణ బ్రాండ్ బజావో పేరు మీదికి ఎలా వచ్చింది. అన్న వివరాలను అదే విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది ఏమిటంటే ఒక చనిపోయిన వారి( హైటెక్ సిటీ కి చెందిన ) కుటుంబానికి సంబంధించిన వారసులు ఎవరు లేనప్పటికీ దొంగ పత్రాలు సృష్టించుకుని అత్యంత విలువైన అ స్థలాన్ని ఆయన పరం చేసుకొని మళ్లీ తిరిగి ఓ అధికారికి బినామీ పేరు మీద మార్చడం జరిగిందని తెలిసింది. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా ఈ కథనంలో "మేజర్ న్యూస్" పొందపరుస్తుంది. ఇదిలా ఉంటే...

**ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీ, సేల్స్ టాక్స్ , ట్రేడ్ లైసెన్స్ లో గోల్మాల్ !**

జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల పలు బట్టల దుకాణాలు ఏర్పాటు చేసుకొని




విచ్చలవిడిగా తక్కువ ధరఅంటూ నాశిరకం విక్రయించడమే కాకుండా ప్రభుత్వానికి పన్నుల రూపేణా సమర్పించాల్సిన జీఎస్టి, సేల్స్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ ఫీజులలో కూడా చాలావరకు అవకతవకలకు పాల్పడినట్లు తెలిసింది. ఆ క్షుద్ర పూజలు చూస్తే హార్ట్ ఎటాక్ గ్యారెంటీ సాధారణంగా దేవుళ్లను , అమ్మవార్లను ప్రత్యేకమైన ప్రదేశంలో ఏర్పాటు చేసి పూజించుకోవడం ఆనవాయితీ అయితే మన బ్రాండ్ మెరవణ అద్దెకున్న ఇంటిలోనే రకరకాల భయానక రూపాలు ఉన్న అమ్మవార్లను ప్రతిష్టించుకుని మంత్రపు గంట శబ్దాలు చేస్తూ, కోళ్లు గొర్రెలు మేకలను విచ్చలవిడిగా బలి చేస్తూ ఆ ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలకు రక్తార్పణం చేయడం పై స్థానికులు, అటువైపు ప్రయాణించే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిసింది. ఇదే కాదు ఆయన చేసే పూజలలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఎందరికో ఎక్కడెక్కడో రక్తాలు వచ్చి అనారోగ్యానికి కూడా గురయ్యారని తెలిసింది. ఇక్కడ భయపడాల్సిన మరో విషయం ఏమిటంటే పొరపాటున ఆరోగ్యం సరిగా లేనివారు ఆ క్షుద్ర పూజలను చూస్తే మాత్రం హార్ట్ ఎటాక్ ఖాయమన్న బలమైన ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆ క్షుద్ర పూజలకు సంబంధించిన ఫోటోలు, మూగజీవాలను అమ్మవార్ల ముందు బలిస్తున్నా చిత్రాలను, ప్రభుత్వానికి ఈయన పెట్టిన పన్ను పంగనామాలను, అనంతపురం జిల్లాలో కొందరికి బినామీగా కాజేసిన స్థలాల వివరాలను స్పష్టంగా "మేజర్ న్యూస్" మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, కూటమి ముఖ్య ప్రజా ప్రతినిధులు ఇలాంటి క్షుద్ర పూజ గాళ్ళకు ఆదిలోనే చరమగీతం పాడి భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## రుద్రంపల్లిలో గుప్తనిధుల వేట యత్నాలు

**జెసిబి, రెండు కార్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**స్థానికులతో పాటు అనంతపురం, కేరళ వాసులు ప్రమేయం ఉన్నట్లు ప్రచారం**

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రుద్రంపల్లి గ్రామ సమీపంలో గురువారం రాత్రి గుప్తనిధుల కోసం పెద్ద స్థాయిలోని పథకం చేశారు. విషయం కాస్త పోలీసులకు చేరడంతో పలువురు వ్యక్తులతో పాటు జెసిబి కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కుందుర్తి మండలం ఎనుములదొడ్డి గ్రామ పంచాయితీ మజార గ్రామమైన రుద్రంపల్లిలో గురువారం రాత్రి పలువురు వ్యక్తులు గుప్తనిధులు కోసం రెండు కార్లలో వచ్చి జెసిబి సహాయంతో గుప్తా నిధుల తవ్వక ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. ఈ సమాచారం అందుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి జెసిబి, కార్లతో పాటు పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో జిల్లా కేంద్రానికి చెందిన కొందరితోపాటు కేరళ వాసులు ఉన్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. రుద్రంపల్లి బిసిలప్ప దేవాలయానికి వెళ్లే దారిలో ఓ వ్యవసాయలో గుప్తా నిధుల తవ్వకయత్నాలు జరిగినట్లు సమాచారం. గురువారం అమావాస్య కావడంతో గుప్తనిధుల తవక ప్రయత్నాలు చేశారని సమాచారం అందుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి వాహనాలతో పాటు వ్యక్తులను తీసుకున్నారు. పూర్తి సమాచారం కోసం సూర్యా ప్రతినిధి కళ్యాణదుర్గం రూరల్ సీఐ యువరాజు సంప్రదించగా ఇందుకు సంబంధించి ప్రత్యేక టీంతో విచారణ జరుగుతుందని వివరాలు వెల్లడిస్తామన్నారు.

## డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం..

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యాసంస్థలు, హాస్టల్స్, కాలేజీలు, యూనివర్సిటీలు తదితర ప్రాంతాల్లో కూడా టోల్ ఫ్రీ ని ఏర్పాటు చేసి డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం లేకుండా గట్టి నిఘా పెంచి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా కూడా డ్రగ్స్ సంబంధిత సమాచారం సేకరించి ఆయా శాఖలకు సమాచారం అందించాలని అలాగే ప్రజల్లో కూడా వీలైనంతగా అవగాహన కల్పించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ ఈ అంశంలో తీసుకున్న చర్యలపై ప్రతి మాసానికి ఒకసారి నివేదికనుఅందజేయాలన్నారు. డ్రగ్స్ కేసులో ఎదుర్కొంటున్న బాధితులకు కౌన్సిలింగ్, డి- అడిక్షన్ సెంటర్స్ ద్వారా సహాయం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా డ్రగ్స్ విభాగం అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు తమ నియంత్రణ ప్రాంతంలో ఉన్న మెడికల్ ఏజెన్సీలు మరియు మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎన్ .ఆర్. ఎక్స్. డ్రగ్స్ ఇవ్వకూడదని స్పష్టంగా చెప్పి అందుకు సంబంధించి రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయించుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయం వద్ద డ్రగ్స్ వ్యసనం నియంత్రణకు సంబంధించిన ప్రచార అవగాహన గోడ పత్రికలను మరియు ఈగల్ ట్రోఫీ నంబర్ ఉన్న ప్రచార సామాగ్రిని అతికించాలని ఆదేశించారు.



## అలుగు అనే జంతువును అప్పజెప్పిన గ్రామస్తులు

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం తాళ్లకేర గ్రామంలోని మిట్టు మధ్య రాత్రి 1 కి తాళ్లకేర గ్రామంలో అరణ్య, కొండ ప్రాంతంలో నివాచించు అలుగు అనే జంతువు ప్రతేక్షమైంది దీని చూసిన వారు ఉదయం వి.ఆర్.ఏ బద్రికి తెలియజేసారు, ఆ జంతువు ను బద్ర పరచి ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ కి ఫోన్ ద్వారా తెలియపరిచారు.తాళ్లకేర కు పిలవడం జరిగింది, ఆర్ ఓ, వారి సిబ్బంది వచ్చి గ్రామస్తుల తో స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ దామోదరరెడ్డి, ఆర్.ఐ.రామాంజనేయులు, బెస్త శ్రీరాములు, రామకృష్ణ, వి.ఆర్.ఏలు బద్రి, బాలకృష్ణ, రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేడు వైసీపీ విస్తృత స్థాయి సమావేశం

**పాల్గొననున్న రాయదుర్గం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మెట్టు**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని సోమలాపురం గ్రామంలో శనివారం ఉదయం వైసీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి నట్లు వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు హెచ్ కె. హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో ఉండే వైసీపీ అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ సంఘాల, శ్రేణులు, నాయకులు తరలివచ్చి జయప్రదం చేయాలని హనుమంత్ రెడ్డి అన్నారు.

## 31 లోపు పంట బీమా చేయించుకోండి...

**మండల వ్యవసాయ అధికారి శుభకర..**



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల రైతు సోదరులకు మండల వ్యవసాయ అధికారి శుభకర్ మాట్లాడుతూ.. పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం కింద కూడేరు మండల వ్యాప్తంగా రైతు రైతులు సాగు చేస్తున్న పంటలు పత్తి, వేరుశనగ, దానిమ్మ, బత్తాయి, టమాట, అరటి పంటలకు జూలై నెల31 లోపు పంటల భీమా చేసుకోవాలి అని మండల రైతులకు తెలియజేశారు.అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద కంది,పప్పు శనగ, ఎర్ర మిరప,జొన్న, మొక్కజొన్న, ఆముదం పంటలకు కూడా జూలై నెల 31వరి పంటకు ఆగస్ట్ 15లోపు పంట భీమా చేసుకోవాలి అని మండల రైతులను వ్యవసాయ అధికారి శుభకర్ కోరారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని అమలు చేయునది అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపె నీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనను అమలు చేయునది.ఫ్యూచర్ జనరలి టోటల్ఇన్సూరెన్సొల్యూ షన్స్ ఈ కంపెనీల ద్వారా రైతులకు అందజేస్తాయని ఆయన తెలిపారు.

## నేడు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో 26వ తేదీ శనివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు తోటలో నిర్వహించబడునని మండల కన్వీనర్ మచ్చన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంఎల్ఏ వై విశ్వేశ్వర్ రెడ్డి హాజరవుతారని, కావున మండలంలోని జెడ్పిటిసిలు పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు కొత్తగా నియమింపబడ్డ మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మరియు నాయకులు కార్యకర్తలు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నామన్నారు.

## 27న చందన షాపింగ్ మాల్ అనంతపురంలో ప్రారంభం..



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఈనెల 27వ తేదీన అనంతపురం 80 ఫీట్ రోడ్డు సూర్య నగర్ సర్కిల్ లో దక్షిణ భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన చందన ఫ్యామిలీ షాపింగ్ మాల్ ప్రారంభం కానుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ,పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణిశ్రీ, జిల్లా జడ్పీ చైర్మన్ గిరిజ, అనంత నగర మేయర్ వాసీమ్ సలీమ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ యం .కేశవరెడ్డి, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ తదితరులు ముఖ్య అతిథులుగా ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారు. అలాగే ప్రముఖ సినీనటి హరిహర వీరమల్లు, హీరోయిన్ నిధి అగర్వాల్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేయబడును. 40 సంవత్సరాల అనుభందం కలిగిన చందన సంస్థ ఇపుడు సరికొత్త రూపంలో చందన షాపింగ్ మాల్ పేరుతో కంచి, ధర్మవరం, బెనారస్, పోచంపల్లి, ఇక్కత్, గద్వాల్ పట్టు చీరలు, డిజైనర్ బ్రిడల్ కలెక్షన్స్, చుడిదార్స్, లెహంగాస్, గాగ్రాస్, వెస్టర్న్ వెర్, జెంట్స్ బ్రాండెడ్ రెడీ మెడ్, జీన్స్, క్యాజువల్ షర్ట్స్, ఫార్మల్ షర్ట్స్, టి షర్ట్స్ అందరికి అందుబాటు ధరలలో మార్కెట్ కంటే 30 శాతం తక్కువ ధరలతో అనంతపురం ప్రజలకు ఒక ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతి ఇవ్వడానికి వస్తున్నందుకు చాలా సంతోషం గా ఉందని మేనేజింగ్ డైరెక్టర్ మావూరి శ్రీనివాసరావు తెలియజేశారు.

## పాఠాలు పక్కనపెట్టి.. చీటీల పాటలు..

## టీచర్..!! చీటర్?



### సివిల్ కోడ్‌కు వ్యతిరేకంగా వడ్డీల వ్యాపారం... త్వరలోనే కనుమరుగు కానున్న ఆరవి ఎవరు..?

చీటర్..? టీచర్..!! ఇలాంటి పదాలు వాడేందుకు ఎబ్బెట్టుగా ఉన్నా అది కొందరు ఉపాధ్యాయుల విషయంలో తప్పదం లేదు మరి. అనంతపురం జిల్లాలో ఇదివరకే కొందరు టీచర్లు వడ్డీల వ్యాపారాలు, చీటీల వ్యవహారాలతో మందిని మోసం చేసి ఐపీలు పెట్టిన సందర్భాలు లేకపోలేదు. ఇప్పుడు తాజాగా అలాంటి వ్యవహారమే పునరావృతం కాబోతోందా..? అసలు విషయానికి వస్తే.. కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జిటి గా పనిచేస్తున్న ఇతను విద్యార్థులకు విద్యా బుద్ధులు, పాఠాలు చెప్పాల్సింది పోయి చీటీల పాటలు పాడుకొనేందుకే అధిక సమయం గడుపుతున్నాడు.

**త్వరలోనే కనుమరుగు కానున్న ఆరవి ఎవరు..? బడిలో హాజరు మాత్రమే వేసి, పాఠాలకు పంగనామాలు పెట్టి తోటి ఉపాధ్యాయులను తన రొంపిలోకి లాగుతున్న మాస్టర్.. గురించి విస్తు గొలుపే ఆధారాలతో పాఠకులకు తెలియజేస్తాం..**

తోటి ఉపాధ్యాయులకు మాయమాటలు చెప్పి చీటీలు కట్టించుకుంటాడు. ఆ తర్వాత నెల నెల వసూళ్ల వ్యవహారం అంత ఆయన సతీమణి చూసుకుంటారు. అక్కడితోనే ఈయన దురాశ తగ్గలేదు. వడ్డీల వ్యాపారం లో కూడా ఈయన సిద్ధహస్తుడే. నూటికి రూ. 3 లేదా రూ. 4 వడ్డీలకు తిప్పుతాడు. ఎలాగు తన సహచరులు, మిత్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడంతో ఇతని కాల్ మనీ వ్యాపారం యదేచ్ఛగా సాగుతోంది. సివిల్ కోడ్ కు వ్యతిరేకంగా మాత్రమే ఈ గురువు వ్యవహరిస్తే అది శాఖపరమైన చర్య కిందకు వస్తుంది. కానీ.. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఇప్పటికే భూముల పైన విపరీతంగా పెట్టుబడులు పెట్టిన ఈయన త్వరలోనే ఐపి పెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన వద్ద చీటీలు వేసిన ఉపాధ్యాయులు ఇప్పటికీ మేలుకోకపోతే అంతే సంగతులు.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

## పీ4పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్.



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం సాయంత్రం పీ4పై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సీపీఓ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్) కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో బంగారు కుటుంబాలను ఉన్నత స్థానానికి తీసుకొచ్చేందుకు మార్గదర్శకుల గుర్తింపు వేగవంతం చేయాలని ఆదేశించారు.

## శ్రీ అంబాభవాని మాతకు శ్రావణ మాస ప్రతేక పూజలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ అంబాభవాని వీధిలో ఉన్న శ్రీ అంబాభవాని దేవాలయంలో శ్రావణమాసం ప్రారంభం అవడంతో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారిని పసుపు



కుంకుమలతో వైభవోపేతంగా అలంకరించారు. ఆలయ పూజారులు. అనంతరం స్వకుల సాలి మహిళా మణులు తమ తమ ఇంటి వద్ద నుండి పిండివంటలను పండ్లను ఒడిబియ్యాని అమ్మవారికి తీసుకొచ్చారు. అనంతరం లలిత సహస్రనామం పటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా మణులు పాల్గొన్నారు. మహిళా మండలి సభ్యులు వచ్చిన ఆడవారికి గాజులను తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వకుల సాలి సమాజం రాష్ట్ర అధ్యక్షులు కాంబ్లె నాగేష్,స్వకుల సాలి సమాజ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కేందోలే శారద తాడిపత్రి పట్టణ ప్రెసిడెంట్ కేందోలే చంద్రశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## బేలోడులో తెలుగు తమ్ముళ్లదే బలం

### ఘన స్వాగతం పలికిన బేలోడు గ్రామ ప్రజలు

### ఉత్సాహంతో చిందులేసిన ప్రజలు



**గుమ్మగట్ట మేజర్ న్యూస్ :** బేలోడు గ్రామంలోని శుక్రవారం ఏడాది సుపరిపాలన సూపర్ సిక్స్ పథకాలపై గడప గడపగడపకు ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులును గజమాలతో ఘన స్వాగతం పలికారు యువ నేత బేలోడు సంజీవ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సుపరిపాలన తొలి అడుగు ప్రతి గడపగడపకు వెళ్లి ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న విషయంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రజలు సానుకూలంగా స్పందించి ప్రభుత్వ పథకాలు సూపర్ సిక్స్ లో భాగంగా మాకు అందుతున్న ఇస్తారంటూ సమాధానం ఇచ్చారు గ్రామంలోని పెద్ద ఎత్తుగా ర్యాలీని ఏర్పాటు చేసి డిజె సౌండ్ తో ప్రజలు మహిళలు పురుషులు చిన్నపిల్లలు గంతులేశారు ఉత్సాహంతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఉల్లాసంతో ముగించుకున్నారు ఈ సందర్భంగా కాలువ మాట్లాడుతూ నీలుడు గ్రామానికి సూపర్ సిక్స్ పథకాలు ఎక్కువ శాతం అందాయని మండలంలోని పెద్ద ఎత్తున ప్రభుత్వం నుంచి సాయం పొందుకున్న గ్రామం బేలోడు గ్రామ గోకులం షెడ్లులు రోడ్లు ప్రజలకు సానుకూలంగా అందాయి అయితే రాబోయే ఎన్నికల్లో మన పార్టీని గెలిపించి మరిన్ని మంచి అవకాశాలు పొందుకోవాలని కోరారు మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ప్రజలందరికీ అందాయని నమ్ముతున్నాము ముందున్న రోజులు మంచి రోజులు వస్తాయి స్థానిక ఎన్నికల్లో మన పార్టీని గెలిపించండి అని మాట్లాడారు సన్నన్న మండల గిరిమల్లప్ప బేలోడు సంజీవ మాట్లాడుతూ గ్రామంలో సుపరిపాలన అందినది గ్రామ ప్రజలందరూ కూడా పార్టీని ఆశీర్వదించి రాబోయే రోజుల్లో మంచి పరిపాలన కొరకు ఎదురు చూడాలని పార్టీ బలోపేతం కొరకు ప్రత్యేక కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి మండల కన్వీనర్ గిరిమలప్ప క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న బేలోడదు సంజీవ గుమ్మఘట్ట సదాశివ చుట్టుపక్కల గ్రామాల కార్యకర్తలు నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మాజీ ఎంపిటీసీలు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు, వరుడి తండ్రిని చెట్టుకు కట్టేసి కొట్టిన వధువు తల్లిదండ్రులు

**జిల్లా ఎస్పీ నీ ఆశ్రయించిన ప్రేమ జంట**

**తమకు ప్రాణహాని ఉందని ఎస్పీని కలవడానికి వచ్చిన ప్రేమజంట.**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలానికి చెందిన స్వామి గౌతమి రెండు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. గురువారం రాత్రి ఇంటి నుంచి వెళ్ళిపోయి ఒక దేవాలయంలో వివాహం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న యువతీ తల్లిదండ్రులు 5 మంది యువకుడి తండ్రి నీ తీసుకువచ్చి గ్రామంలోని ఓ చెట్టు వద్ద కట్టేసి చితకబాదారు . ఊరి పెద్దలు అడ్డుపడి, విడిపించారు. ఈరోజు ఉదయం చీలగురికి వద్ద ఓ దేవాలయంలో పెళ్లి చేసుకుని నేరుగా ఎస్పీని కలవడానికి జిల్లా కేంద్రానికి వచ్చిన ప్రేమికులు ఎర్రిస్వామి గౌతమి, లో ఆవేదన వ్యక్తం చేశారు తమత ప్రాణహాని ఉందని తమ ప్రాణం కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం

### – సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం , మేజర్ న్యూస్ : అత్యవసర సమయాల్లో కార్పోరేట్ వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఒక వరమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బెంగళూరు, అనంతపురం, బళ్ళారి ఇతరత్ర ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో ఆపరేషన్లు చేయించుకున్న 26 మందికి రూ.17 లక్షల చెక్కులను రాయదుర్గంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఒక రాయదుర్గం నియోజకవర్గంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.కోటి 20 లక్షలు డబ్బులు తీసుకువచ్చిబాధిత పేద కుటుంబాలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, గుమ్మగట్ట ,రాయదుర్గం మండలాల కన్వీనర్లు గిరిమల్లప్ప, కురుబ హనుమంతు, గుమ్మగట్ట క్లస్టర్ ఇంఛార్జ్ కాలవ సన్నన్న, 75 వీరాపురం సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలి

### – డివిల్పిఓ శివకుమారి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వసతి గృహాలలోని విద్యార్థులకు ప్రభుత్వ నిర్దిష్ట ప్రమాణాల మేరకు మౌలిక వసతులు, నాణ్యమైన ఆహారం, తాగునీరు వంటి వస తులు కల్పించాలని డివిజనల్ పంచా యితీ ప్రత్యేక అధికారి శివకుమారి పేర్కొ న్నారు. శు క్రవారం మండల పరిధిలోని ఇనుముల వారిపల్లి బీసీ బాలుర వసతి గృహాన్ని డివిల్పిఓ ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. వసతి గృహంలోని విద్యా ర్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భోజన వసతులు, మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సా కా లు, ట్రంకులు, పరు పులు, పుస్తకాలు తదితరాలు సక్ర మంగా అందుతు న్నాయా? లేదా? అని పరిశీలించారు. స్థానిక బీసీ బాలుర వసతి గృ హంలో సుమారు 85 మంది విద్యార్థులు వసతి పొందుతు న్నారని, వారికి శుద్ధ మైన తాగునీరు అందించడానికి ఆరో సిస్టం ఏర్పాటు చేయా లని స్థానిక టిడిపి నాయకుడు కార్తీక్ నాయుడు డిఎల్పిఓకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, పంచాయతీ సెక్రెటరీ బాబ్జాన్, వెల్ఫేర్ అసిస్టెంట్ నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ వాటర్ గీజర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి వసుంధర దేవి

### – నూతన బిటి రహదారి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి





లేపాక్షి, మేజర్ న్యూస్ : హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి శుక్రవారం లేపాక్షి మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే సతీమణి రాక సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని లేపాక్షి నవోదయ పాఠశాల నందు హెరిటేజ్ కంపెనీ పి ఎస్ ఆర్ ఫౌండ్ రూ. 8 లక్షలతో ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ గీజర్ను ప్రారంభించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ. 3 కోట్లతో బిసలమనేపల్లి నుంచి ఓబుళాపురం వరకు నూతనంగా నిర్మించిన బీటి రహదారిని ప్రారంభించారు. అలాగే మండలంలో పలు అభివృద్ధి పనులతో పాటు విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమా వేశమై విద్యాభివృద్ధి, పాఠశాలలు కల్పి స్తున్న మౌలిక వస తులపై ఆరా తీయడంతో పాటు బాగా చదువుకో వాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధికారులు పాల్గొ న్నారు.

## బంగారు కుటుంబాల ఎంపికపై గ్రామసభ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 సర్వేలో భాగంగా బంగారు కుటుంబాల ఎంపిక కోసం శుక్రవారం అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలో బంగారు కుటుంబాల ఎంపిక అర్హతల పై గ్రామ ప్రజలకు వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ఆధారంగానే బంగారు కుటుంబాల ఎంపిక జరుగుతుందని తెలిపారు. గ్రామ టిడిపి నాయకులతో కలిసి బంగారు కుటుంబ ఎంపికలో అర్హుల జాబితా చర్చించారు. ఇంకా ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, ప్రజలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బాలయ్య ఎక్కడున్నా.. హిందూపురం అభివృద్ధి గురించే ఆలోచిస్తాడు

### –మహిళల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం –పురం పర్యటనలో వసుంధర దేవి వెల్లడి



**హిందూపురం మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఎక్కడున్నా హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి గురించే ఆలోచిస్తాడని, అదేవిధంగా మహిళా మణుల అభివృద్ధి జరిగే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా ఆచరణలో తెస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని బాలయ్య సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రూరల్ మండల పరిధిలోని గోళ్ళాపురం పారిశ్రామిక వాడలో మూడు కోట్ల రూపాయల వ్యాయం తో నిర్మించిన 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ప్రారంభించారు.అనంతరం హిందూపురం రూరల్ మండలం కిరికిరి పంచాయతీ వీవర్స్ కాలనీలో ఏర్పాటుచేసిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వసుంధర దేవి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు స్థాపించిన వీవర్స్ కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. అతేకాకుండా ఈ కాలనీకి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ చూపి రోడ్లు వేయించడం జరిగిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కాలనీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉండటంతో వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇక్కడ నేసే చీరలు మేము కట్టుకుంటున్నామని వసుంధర దేవి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, సంవత్సర కాలంలోనే నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు తో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే హిందూపురం నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని బాలకృష్ణ కృత నిశ్చయంతో ఉన్నారని,ఈనెల 31న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం మరింత అభివృద్ధి చేసేందుకు ఢిల్లీ పెద్దల తో మాట్లాడతారని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.అంతేకాకుండా రాష్ట్రంలో ఆగస్టు 15 వ తారీఖున స్వాతంత్రం వచ్చిన రోజు శుభ సందర్భంగా కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేయబోతున్నారని ఆమె స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు బాగా అందుతున్నాయని మహిళలు వసుంధర దేవితో పేర్కొన్నారు ఈ సందర్భంగా వసుంధర దేవికి మహిళలు పూలమాలలో శాలువాలు తప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు, ఆందోళనలు నిషేధం...



**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలు, ఆందోళనలు నిషేధించడం జరిగిందని జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. ఇక నుండి ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చౌక్ గా నిర్ణయించడం జరిగింది, అన్ని రాజకీయ పార్టీ, ప్రజా సంఘాలు, ట్రేడ్ యూనియన్లు మహిళా సంఘాలు ప్రతినిధులకు జిల్లా ఎస్పీ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఒకే రహదారిలో శ్రీ సత్యసాయి బాబా విద్యాసంస్థలు, కళాశాలలు ఉండడంవల్ల ధర్నాలు, ఆందోళనలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ విషయాలన్నిటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ తో చర్చించిన అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద వీటిని నిషేధించడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం సమస్యలు విన్నవించుకునేందుకు జిల్లా నలమూలల నుండి సామాన్య ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్ కార్యాలయంకు వస్తుంటారని, వీటివల్ల ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని ఆర్డిఓ కార్యాలయం ధర్నా చౌక్ గా నిర్ణయిస్తూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు పెద్ద ఎత్తున తలపెట్టడంతో ఈ వేడుకలకు ప్రపంచ దేశాల నుండి ఎంతోమంది ప్రముఖులు, వివిఐపీలు పెద్ద ఎత్తున భక్తులు విచ్చేయడం జరుగుతుందన్నారు. అందుకోసమే ఆర్డిఓ కార్యాలయం సమీపంలో ధర్నా చౌక్ వద్ద ఈ కార్యక్రమాలు చేపట్టుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో పార్కింగ్ స్థలం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజా సంఘాలు ,అన్ని రాజకీయ పార్టీ నాయకులు, ట్రేడ్ యూనియన్లు మహిళా సంఘాలు, ప్రతినిధులు గమనించగలరని విజ్ఞప్తి చేశారు. ధర్నాలు నిర్వహించుకునే ప్రజా సంఘాలు వారు ముందస్తు అనుమతుల కోసం పుట్టపర్తి డిఎస్పికి దరఖాస్తు ఫారాన్ని అందజేసి, ఏ పార్టీ వారు ధర్నా చేస్తున్నారు, ఎంతమంది వస్తున్నారు, ఎన్ని వాహనాలు వస్తున్నాయి అన్న వివరాలను పొందపరిచి అనుమతులు పొందాలని సూచించారు.

## రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి భూమిపూజ



చిలమత్తూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచా యితీ తమ్మినాయన పల్లి గ్రామ రహదారికి శుక్రవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి భూమి పూజ చేశారు. ఈ సందర్భం గా మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్ గ్రామానికి విచ్చేసిన హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి కి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తమ్మి నాయినిపల్లె రహదా రికి భూమి పూజ చేశారు. ఈ నేప థ్యంలో ఆ గ్రామ ప్రజ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో నియోజక వర్గ, మండల టిడిపి నాయకులు, కార్య కర్తలు విరివిగా పాల్గొన్నారు.

## వైభవంగా సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భగవాన్ బాబా వారి శత జయంతోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథం భారతదేశ మంతటా ప్రయాణిస్తూ భక్తులకు ఆశీస్సులు అందజేస్తూ కొనసాగు తోంది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలో 40రోజుల పాటు అన్ని సమితులలో రథోత్సవం కార్యక్రమం సత్య సాయి జిల్లా అధ్యక్షు లు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో హిందూపురంలో పట్టణంలో శుక్రవారం శ్రీ సత్యసాయి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ దంపతులు రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవం కంచి కామాక్షి కళ్యాణ మండపం నుండి ప్రారంభమై పురవీధుల గుండా సాయి సదన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలవికాస్ సమన్వయకర్త మధుసూదన్, రాష్ట్ర యువజన సమన్వ యకర్త గౌతమ్, జిల్లాలోని అన్ని విభాగాల సమన్వయకర్తలు, హిందూపురం సమితి కన్వీనర్ శ్రీకాంత్, భజన మండలి సభ్యులు, బాలవికాస్ పిల్లలు, చిన్మయ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సత్య సాయి బాబా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# ఆర్థిక స్వావలంబనతోనే సామాజిక సమానత్వం



**రొద్దం, మేజర్ న్యూస్ :** మహిళా ఆర్థిక స్వావ లంబన తోనే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు బబ్లు గంగులీ పేర్కొన్నారు. అనంత శక్తి సొసైటీ 26వ వార్షిక మహాసభ స్థానిక కార్యాలయంలో శుక్రవారం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ మహాసభ సుశీలమ్మ అధ్యక్షతన సీఈవో లావణ్య ఆధ్వర్యంలో సభను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా 2024 నుండి2025 వరకు ఆర్థిక నివేదికను పాలకవర్గ మార్పులు చేర్పులను సొసైటీ సీఈఓ సభ్యులకు నివేదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టింబక్టివ్ కలెక్టివ్ వ్యవస్థాపకులు బబ్లు గంగోలి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఆర్థిక, రాజకీయ నాయకత్వం రంగాలలో ముందు ఉండాలని పిలుపునిచ్చారు. మహిళా ఆర్థిక స్వావలంబనతోనే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఎదుగుదలకు పరిపాలన నిర్వహణ ఆర్థిక క్రమశిక్షణతోనే మహిళలు అభివృద్ధి చెందుతారని డైరెక్టర్ సుకన్య తెలిపారు. ఈ వార్షిక మహాసభలో మండలంలోని మహిళలు దాదాపు పదివేల మంది కలిసికట్టుగా 18 కోట్లు లావాదేవీలతో సమర్థవంతంగా సొసైటీని నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలు ప్రత్యేకంగా చిన్నారుల చెక్కభజన, పాటలు, నృత్యాలు, ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ఇంబెక్టివ్ కలెక్టివ్ మేనేజర్లు సిబ్బంది, మహాశక్తి సీఈఓ రమీజా, రవళి, అనంత శక్తి సిబ్బంది మహిళా సభ్యులు 700మంది పాల్గొన్నారు.

# కేంద్ర బృంద సభ్యులు పర్యటన



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ – 2025లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామ పంచాయతీని కేంద్ర బృంద సభ్యులు గ్రామములో పర్యటించారు. ఇందులో భాగంగా గ్రామములోని జడ్.పి. హెచ్.ఎస్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రము, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, గ్రామసచివాలయం, చెత్త సంపద కేంద్రము, గ్రామములో ఉన్న గృహాలను మరుగుదొడ్డను, నీటి వసతి, పరిసరాలు పరిశుభ్రతను, మురుగు నీటి వనరులను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. తొలుత సచివాలయంలో రికార్డులను వారు పరిశీలించారు.తదుపరి ఘన పదార్థాల రవాణాకు ఏర్పాట్లు, ద్రవ వ్యర్థాల నిర్వహణ గూర్చి, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయుట లాంటి అంశాలపై పలు సూచనలను తెలియజేశారు. తదుపరి గ్రామపంచాయతీ ఆఫీసు పనితీరును అడిగి తెలుసుకుంటూ, పలు రికార్డులు కూడా వారు పరిశీలించారు. మొత్తం మీద చిగిచెర్ల గ్రామం నిర్వహణపై కేంద్ర బృందం సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు కే రామాంజినేయులు, జిల్లా ఎస్ బిఎమ్ కో ఆర్డినేటర్స్ అనంత, డి సాయి నాథ్ బాబు, మండల అధికారులు, డిప్యూటీ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ బాబయ్య, పంచాయతీ సెక్రెటరీ రెడ్డమ్మ, గ్రామ నాయకులు రాఘవ రెడ్డి, పార్థ రెడ్డి, చంద్రాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన స్కూల్ టోర్నమెంట్

**- కబడ్డీ, క్రికెట్ ఫైనల్స్ లో విజేతలకు బహుమతులు**
**- పాల్గొన్న మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ధర్మవరం టౌన్లోని ఆర్డిటి మైదానంలో నిర్వహించిన స్కూల్ టోర్నమెంట్ సీజన్ 3 కబడ్డీ మరియు క్రికెట్ ఫైనల్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని అభివృద్ధి చేయడమే కాక, బహుముఖ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలిచాయి. ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరై, మ్యాచ్లను ప్రారంభించి, విజేతలకు ట్రోఫీలు అందజేశారు. బాలికల విభాగంలో కబడ్డీలో మున్సిపల్ హై స్కూల్, కొత్తపేట విజేతగా నిలవగా, కేజీబీవీ మోటుమర్ల రన్నరప్గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్సీసీఎస్ రైల్వే స్కూల్, కొత్తపేట జట్టు విజేతగా, జెడ్పీహెచ్ఎస్ గొట్లూరు జట్టు రన్నరప్గా నిలిచింది. క్రికెట్ పోటీల్లో బాలికల విభాగంలో మున్సిపల్ స్కూల్ కొత్తపేట జట్టు విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ రన్నరప్గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్సీసీఎస్ రైల్వే హై స్కూల్ విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ జట్టు రన్నరప్గా నిలిచింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రతిభ, క్రీడా నైపుణ్యాలను వెలికితీసే ఈ తరహా పోటీలు ఎంతో అవసరం. మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శనంలో ధర్మవరం నియోజకవర్గంలో విద్య, క్రీడా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, బీజేపీ నాయకులు బిల్లే శ్రీనివాస్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ గురువులకు ఘన వీడ్కోలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని దొడగట్ట గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు హరీష్ రావు 9వ సంవత్సరాలుగా పనిచేసి బదిలీ అయిన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు సభను ఏర్పాటు చేసి రూ. 20000లు విలువ కలిగిన వెండి ప్రమిదలను హరీష్ రావుకి ప్రధానం చేశారు. ఆయన విద్యార్థులను తన కుటుంబంలో భావించి క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించి ప్రతి సంవత్సరం ఏపీఆర్ఎస్ సీట్లు సాధించడానికి కృషి చేశాడని గ్రామస్తులు కొనియాడారు.ఇన్ని రోజులు వారి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తేజ, జయచంద్ర, గిరిధర్, ఎస్ఎంసి చైర్మన్ నరసింహమూర్తి, సుకన్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతోనే సుపరిపాలన

**- నియోజకవర్గ అభివృద్ధి పరిటాల ఎమ్మెల్యే సునీతమ్మ లక్ష్యం**
**-క్లస్టర్ ఇన్ చార్జ్ బోగినేపల్లి రాము**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలతోనే రాష్ట్రంలో సుపరి పాలన సాగుతోందని తెదేపా మండల క్లస్టర్ ఇంచార్జ్ బోగినేపల్లి రాము అన్నారు ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో మాట్లా డుతూ రాప్తాడు నియోజకవర్గంలో సుపరి పాలనతోనే రెట్టింపు అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తూ సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని రాప్తాడు మండలంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇంచార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో విజయ వంతంగా వంద శాతం పూర్తి చేశామన్నారు. యువతకి ఉద్యోగ కల్పన మెగా డీఎస్సీ తదితర సంక్షేమ పథకాలతో రాష్ట్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్ని చెరువులకు నీరు అందించి రైతాంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు.

### నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహమే

# నన్ను ఇంత దూరం తీసుకొచ్చింది

**ధర్మవరపు కొండన్న వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**
**పాల్గొన్న పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు**




**రామగిరి మేజర్ న్యూస్** ఆరోజు నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహం సహకారమే నన్ను ఇంత దూరం తీసుకొచ్చిందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే సునీత తండ్రి ధర్మవరపు కొండన్న వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఘాట్ వద్ద ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్, వాటర్ బాటిల్స్ వంటి సామాగ్రి అందజేశారు. ఆ తర్వాత యల్లమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తన తండ్రితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్నప్పటి నుంచి ఆయన ప్రోత్సాహం వలనే ఈ స్థాయికి వచ్చానన్నారు. పరిటాల రవి మరణం సమయంలో ఆయన నాకు ఎంతో అండగా నిలిచి మనో ధైర్యాన్ని ఇచ్చారన్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చేయడం చూసిఎంతో ఆనందించే వారని సునీత అన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**రామగిరి మేజర్ న్యూస్** రాప్తాడు నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ కింద ఎమ్మెల్యే పరిటాల సునీత సాయం అందించారు. వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో 7 మందికి ఐదు లక్షల 11 వేల రూపాయలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇది తమకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. కొన్ని సార్లు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య శ్రీ వర్తించని వారు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతుంటారన్నారు. ఇలాంటి వారికి కూడా అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు..

# త్వరగా ఆర్టీఈ12(1)సి అకౌంట్ ఓపెన్ చేయాలి

**: మండల విద్యాధికారి మున్వర్ భాషా**



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాలను మండల విద్యాధికారి తనిఖీ చేశారు. అనంతరం విద్యాధికారి తెలుపుతూ త్వరగా పాఠశాల పేరు ఆర్టీఈ ఉండేటట్లుగా బ్యాంక్ ఎకౌంటు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ కూడా ఓపెన్ చేయుటకు అనుమతించి ఉన్నారు.కావున మినిమం బాలన్స్ తో సేవింగ్ అకౌంట్ అయినా ఓపెన్ చేసి త్వరగా అప్లోడ్ చేయాలని మండల విద్యాధికారి మున్వార్ భాష తెలిపారు.

# బదిలీలు సాధారణం.. సేవలు నిరంతరం.

**- బదిలీపై వెళ్లిన ఏ డి ఏ మరియు వ్యవసాయ అధికారులకు సన్మానం.**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం ఎన్జీవో హోం నందు హిందూ పురానికి బదిలీపై వెళ్లిన ఏడిఏ జి కృష్ణయ్య కి మరియు ధర్మవరం డివిజన్ నుండి బదిలీపై వెళ్లిన వ్యవసాయ అధికారినిలు, అధికారి కృష్ణకుమారి , రమాదేవి, ఉదయ్ కుమార్ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ కృష్ణయ్య వ్యవసాయ రంగానికి చేసిన సేవలను కొనియాడారు, ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని వ్యవసాయ శాఖ సిబ్బంది పేర్కొన్నారు. ధర్మవరం వ్యవసాయ డివిజన్ ఎరువు పురుగు మందుల డీలర్లు తమ మండలాల్లో పనిచేసిన వ్యవసాయ శాఖ అధికారులతో తమ అనుబంధాన్ని పంచుకొని కొత్త ప్రదేశంలో మంచి జరగాలని ఆకాంక్షించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ధర్మవరం లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.... ధర్మవరం డివిజన్ లో కృష్ణయ్య చేసిన సేవలు కొనియాడుతూ... వారి సేవలను కొనసాగిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ వ్యవసాయ అధికారులు ఏఈవోలు విహెచ్ఏలు ,వీఏఏలు, వీపీఏ లు ఎంపీఈఓ లు ధర్మవరం డివిజన్ కార్యాలయ సిబ్బంది మరియు ఎరువు పురుగు మందుల డీలర్లు పాల్గొనడం జరిగింది.

# శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్రలో పాల్గొన్న సత్యసాయి భక్తబృందం..



మడకశిర మేజర్ న్యూస్: భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా ప్రపంచ శాంతి కోసం భారత దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర శుక్రవారం రోజు సత్యసాయి జిల్లా మడకశిర పట్టణానికి చేరుకుంది అనంతరం సత్యసాయి మందిరంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మడకశిర భగవాన్ శ్రీ సత్యసాయి భక్త బృందంతో పాటు భక్తుల నడుమ సత్య సాయి బాబా నామస్మరణతో భజన పాటలతో పట్టణంలోని పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి భక్తులకు సత్యసాయి దర్శన భాగ్యం కలిగించారు. ఈ కార్యక్రమం లో మడకశిర సత్య సాయి సేవ సమితి కన్వీనర్, తో పాటు కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# చిరుత దాడిలో ఏడు గొర్రెలు మృతి..



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మోద పంచాయతీ పుట్టగుర్లపల్లి గ్రామానికి చెందిన దాసయ్యగారి సూర్యనారాయణ 30 గొర్రెలు ఉన్నాయి అందులో ఏడు గొర్రెలు అనుమానాస్పద స్థితిలో శుక్రవారం తెల్లవారుజామున మరణించాయి. రోడ్డు పక్కన ఉండడంతో చిరుత దాడి చేసి ఉంటుంది అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫారెస్ట్ అధికారులు మొదట చిరుతపులి అని నిర్ధారించే లోపల ఒక ఫోన్ కాల్ రావటం కుక్క కార్చింది ఉన్నతాధికారులు ఫోటోలు చూసి చెప్పున్నారు. అని ఆక్కడి నుంచి వెళ్ళిపోయాడు. పశుసంవర్ధక శాఖ అధికారులు గొర్రెలకు పోస్ట్ మార్టం నిర్వహించారు. ఘటనలో రైతు సూర్యనారాయణ కు దాదాపు రూ. 80వేలు వరకు నష్టం కలిగిందన్నారు పరిగి మండలంలోనే తరచుగా చిరుతలు దాడులు అధికమవుతున్నాయని, నిర్లక్ష్యం విడి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయండి



కదిరి, మేజర్ న్యూస్ : ఈనెల 31వ తేదీన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అధ్యక్షుడి హోదాలో తొలిసారి శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తికి వస్తున్నారని ఆయన పర్యటనను బిజెపి నాయకులు పాల్గొని విజయ వంతం చేయాలని భాజపా నాయ కులు పిలుపు నిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎన్జీవో హోం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి నాయకులు మాట్లా డారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాధవ్ పుట్టపర్తిలో కార్యకర్తలు నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని ప్రతి ఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపులు గంగాధర్, పి టి అంజనేయులు, జిల్లా జనరల్ సెక్రటరీ ఓబులేసు, రేపల్లె రామకృష్ణ, వెంకటేష్ , సుదర్శన్, కడపల సోమశేఖర్, వేణు గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ, మండల అధ్యక్షులు వెంకటేష్, బాబ్జాన్, వేమనా రాయణ, రమేష్, ఆనంద్,కొత్త రమేష్ బాబు, షేక్ సమీవు ల్లా, అశోక్ బాబు, కృష్ణవేణి అమ్మ, కిష్టప్ప, నాగార్జున, సురేష్ గోపి, నరేష్, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సర్వే



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మొరస లపల్లి, శెట్టిపల్లి గ్రామ పంచాయతీలలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ – 2025 లో భాగంగా కేంద్ర బృంద సభ్యులు లక్ష్మీనారాయణ,రామచంద్ర శుక్రవారం పర్య టించారు. గ్రామ పంచాయతీలోని ఎంపీపీ స్కూలు, అంగన్వాడీ కేంద్రము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మసీదు, గ్రామ సచివాలయం, చెత్త సంపద కేంద్రం, గ్రామంలో ఉన్న గృహా లును మరుగు దొడ్లును, నీటి వసతి, పరిసరాలు పరిశుభ్రత ను, మురుగు నీటి వనరులు ను ప్రత్య క్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీఓ రమణ మూర్తి, డిప్యూటీ ఎంపీడీఓ, గంగర త్నమ్మ, ఏ ఈ ఈ ఆర్ డబ్లు శ్రీ చైతన్య కుమార్ రెడ్డి , ఆయా గ్రామ సర్పంచ్ లు , ఎమ్ఆర్పి ఎన్. సుధాకర్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులకు సన్మానం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యా యంలో బదిలీపై వెళ్ళు న్న సచివాలయ ఉద్యో గస్తులను స్థానిక సర్పంచ్ ఆదినా రాయణ, ఎంపీడీవో నరసింహామూర్తి శాలువలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యో గస్తులకు బదిలీలు సర్వసాధారణం మీరు ఇక్కడ ఎలాగైతే నీ ఉద్యోగానికి మంచి పేరు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కులాయప్ప, సచి వాలయ ఉద్యోగస్తులు పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర అధ్యయన బృందం

## – సమస్యలను తెలుసుకున్న అధికారుల బృందం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన అమరాపురం గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న గ్రామైక్య సంఘం భవనంలో శుక్రవారం కేంద్ర అధ్యయన బృందం అధికారి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం స్థానిక సర్పంచ్ వాగేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా డిడబ్ల్యుఎంఏ పిడి విజయ ప్రసాద్, ఏపీడి శివానంద్ నాయక్, ఎంపీడీవో రామారావు, వెలుగు ఎ సి నాగరాజు, ఏపీ ఓ శివన్న, హౌసింగ్ ఏఈ త్రిశూల్, ఏపీఎం ముత్యాలప్ప, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర అధ్యయన బృందం అధికారి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం, పింఛన్ల పంపిణీ, మహిళా సంఘాల పనితీరు గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పథకాల పురోగతిని పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు వికలాంగులకు వితంతువుల ప్రభుత్వం అందించే పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ . అనంతరం ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు పూర్తి చేసిన కూలీలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రస్తుతం కూలీ పనులు చేస్తున్న సోమశేఖర్, మంగళమ్మ ,మంజునాథ్ తదితర కూలీలతో ఉపాధి హామీ పథకం ఏ విధంగా తోడ్పడుతుంది , వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల పనితీరు ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ ఇతర కార్యక్రమాలపై వెలుగు అధికారులతో పాటు మహిళా సంఘాల సభ్యులతో చర్చించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ పర్యవేక్షణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద నిర్మించిన ఇండ్లను మరియు గ్రామ సడక్ యోజన కింద ఏర్పాటు చేసిన సిసి రోడ్లను బంగారుపాళ్యం పుల్లికుంట గ్రామాల్లో పరిశీలించారు. . అదేవిధంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు హనుమంతరాయ, సుకుర్ ఈరన్న, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, చంద్రశేఖర్, ముదిరాజు, గిరీష్, ఓంకార్, మంజునాథ్, వెంకటేష్, ఎర్రగుంటప్ప పాల్గొన్నారు.

# శ్రావణ మాసం ప్రారంభం..

## – ఆంజనేయ స్వామి ఆలయాలను ముస్తాబు చేసిన అర్చకులు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: శ్రావణ మాస మాసో త్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నా యి. ఇందులో భాగం గా పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయాలను మొదటి శనివారం నేడు కానుండడంతో ఆలయాలను అర్చకులు ముస్తాబు చేశారు. నెలరోజుల పాటు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వామి స్వామి వారికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. కదిరి ప్రాంతంలోని శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగను న్నాయి. ప్రతి శ్రావణ శనివారం కదిరి డిపో నుండి పాలపాటి దిన్నెకు ఆర్టీసీ అధికా రులు ప్రత్యేకంగా బస్సుల సైతం తిప్ప నున్నారు. ఈనెల 26న మొదటి, ఆగస్టు 2న రెండవ, ఆగస్టు 9న మూడవ, 16వ తేదీన నాల్గవ, 23న 5వ శ్రావణమాస శనివారం వస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు. పట్టణంలోని సైదాపురం ఆంజనేయ స్వామి ఆలయం, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్దనున్న ఆంజనేయ స్వామి ఆలయం, ఎన్జీవో కాలనీ సమీపంలోని బండకాడ ఆంజనేయ స్వామి ఆలయం శ్రావణమాస ఉత్సవాలకు ముస్తాబు చేసినట్లు అర్చకులు తెలియజేశారు.

# చినగానిపల్లి బంగారు కుటుంబాల ఎంపికపై గ్రామ సభ



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని చినగానిపల్లి గ్రామంలో శుక్రవా రం పి- 4 బంగారు కుటుం బాల ఎంపిక పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామనాథరెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్ద దానికి, నిరుపేద కుటుంబాలను గుర్తిం చి, బంగారు కుటుం బాలుగా అభివృద్ధికి చేయాలని ఉద్దేశంతో ప్రత్యేక ప్రణాళికల కోసం ఈ గ్రామ సభల ను నిర్వహిస్తున్నారు. గ్రామసభలో ఆ కుటుం బాల పేర్లను చదివి వినిపించారు. అధి కారులు ఆ కుటుం బాలకు అవగాహన కల్పించారు. అనంతరం గుర్తించిన ఆ కుటుంబాలను గ్రామాలకు మార్గద ర్శకులుగా మెలగాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామనా థరెడ్డి తోపాటు సర్పంచ్ సరస్వతమ్మ, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్, గంగు లమ్మ, విఆర్ఓ చంద్ర రెడ్డి, ఏఎన్ఎమ్ గంగులమ్మ, షాహిన్ తాజ్, శంకర్, డీలర్ అంజి, ప్రజలు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# చిట్నాడుకులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిట్నాడుకు గ్రామం నందు తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి మరియు వారి సన్నిహితులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిలో తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, రైతు సంక్షేమం, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చే నెల ఆగస్టు 15 నుండి ప్రారంభించే కార్యక్రమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఈ ఏడాదిలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాల అందించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గణేష్, పంచాయతీ కన్వీనర్ ఆనంద్ కుమార్, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ జెడ్పిటిసి కె నరసింహామూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ ప్రకాష్, క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, ఓ కన్వీనర్ చెన్నప్ప, మాజీ డీలర్ శ్రీనివాస్, మాజీ పంచాయతీ కన్వీనర్ చెన్నబసప్ప, మాజీ డీలర్ నాగరాజు, ప్రభు, రామప్ప, హనుమంత రాయ, రఘు, విరుపసముద్రం మంజునాథ్, రుద్రమునియప్ప తదితరులు పాల్గొన్నారు.

# కళ్యుమరి పంచాయతీలో సౌర విద్యుత్ ప్రాజెక్ట్ భూసేకరణపై గ్రామసభ నిర్వహణ..



మడకశిర మేజర్ న్యూస్:2000 మెగావాట్ల సౌర విద్యుత్,ప్రాజెక్టుకు భూ సేకరణకై కళ్యుమరి పంచాయతీలో శు క్రవారం గ్రామసభ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి హాజరైన రైతులలో కొందరు రైతులు గ్రామ సభలోనే సౌర విద్యుత్ ప్రాజెక్టుకు భూములు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా..కన్వీనర్ గంగమ్మ నాగరాజు మాట్లాడుతూ..ప్రతి ఎకరానికి సంవత్సరానికి 30 వేల చొప్పున ప్రతి రెండు సంవత్సరాలకు ఐదు శాతం పెరుగుతుంది అలాగే గ్రామాలలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా గ్రామల అభివృద్ధి పతంలో ఉంటుందని తెలిపారు. ఈ గ్రామ సభకు విచ్చేసిన రైతులు సౌర విద్యుత్ ప్రాజెక్టును తీసుకువచ్చిన నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగరాజు రిటైర్డ్ ఆర్డివో, మండల రెవెన్యూ ఆఫీసర్,లు వీఆర్వోలు, తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతివారం వసతి గృహాలను సందర్శించాలి..

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..



**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి: మేజర్ న్యూస్:** బంగారు కుటుంబాలు, మార్గదర్శకులను గుర్తించడంలో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుంచి పి4, బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శుల ఎంపిక, నమోదు, గ్రామసభలు, ప్రభుత్వ పథకాల సేవలు, ప్రజాస్పందనలు వంటి వివిధ అంశాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తాసిల్దార్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శుల ఎంపిక, నమోదు క్షేత్రస్థాయిలో వేగవంతంగా పూర్తిచేసి తప్పక ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అందరూ అధికారుల సమన్వయంతో గ్రామసభలను నిర్వహించి వారి వద్ద నుండి సానుకూల ప్రజా స్పందనలను సేకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యాలయాల డాక్యుమెంటేషన్ అప్లోడింగ్ వేగవంతంగా చేయాలన్నారు. సచివాల యాలలో బదిలీలు జరిగిన కారణంగా లోటుపాట్లు లేకుండా ఆగస్టు 1వ తేదీన పెన్షన్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం, జాప్యం చేయకుండా ఉండాలన్నారు. ఆయా మండలాలలో ఉన్న వసతి గృహాలకు అధికారులు వారంలో ఒక మారు సందర్శించి త్రాగునీరు సరఫరా, నీటి పైపులైన్ల మరమ్మతులు తదితర వాటిని తనిఖీ చేసి సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా వసతి గృహాల్లో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు తప్పక నీటిని వేడి చేసి చల్లార్చి త్రాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా మండలాల ఎంపీడీవోలు తల్లికి వందనం కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైగ్రేషన్ నాణ్యతగా చేయాలని పొరపాట్లకు తావివ్వ రాదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సేవలపై ప్రజల నుండి సానుకూల ప్రజాస్పందనలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ విజయకుమార్, డిఆర్డిఎ పిడి నరసయ్య, ఎస్డిసిలు సూర్యనారాయణ రెడ్డి, రామసుబ్బయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివ రంగ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, సర్వ శిక్ష పిఓ జయరాజు, డిప్యూటీ సీఈఓ జడ్పీ అధికారులు పాల్గొన్నారు.

# సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమలకు అనుమతులు..

## – జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో విస్తృతంగా పరిశ్రమల స్థాపన జరగాలని తద్వారా ఆర్థిక ప్రగతి సాధించవచ్చునని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 60 వ జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఏపిసి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న పథకాల గురించి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. గత నెల లో జరిగిన సమావేశం నుంచి ప్రస్తుతం ఏక గవాక్ష విధానంలో 224ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోగా 25 దరఖాస్తులను ఆమోదిం చారు. మిగిలిన 16 దరఖాస్తులను కూడా సత్వరమే పరిశీలించి వాటిని కూడా ఆమోదించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశిం చారు. సింగల్ విండో పోర్టల్ లోపారిశ్రామికవేత్తలు దరఖాస్తులు చేసుకున్న అనుమతులను నిర్ణిత సమ యంలో ఆమోదించాలని జిల్లాలో 20 20- 20 23 , 20 23- 27 పాలసీలో 13 యూనిట్లకు గాను రూ. 230 లక్షల 54,540 సబ్సిడీ మంజూరుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. పీఎం ఈజీపి పథకం ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా నడుస్తున్న వారి విజయగాథలు క్రోడీకరించిన వాటిని జిల్లా పరిశ్రమ శాఖ అధికారి కలెక్టర్ కు అందజేయగా దీనిపై ఇన్చార్జి కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోఎంఎస్ఎంఈ పార్కులో ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబుద్వారా యువతకు టెక్నాలజీ ట్రాన్స్ఫర్ స్కిల్ ట్రైనింగ్ ఇచ్చే విధంగా ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# పోలీస్‌శాఖ అంటేనే సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం..

## శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న



**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** పోలీస్ శాఖ అంటేనే ఎంతో సవాళ్ళతో కూడుకున్నదని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో శిక్షణ కాలం పూర్తి చేసుకున్న ట్రైని డిఎస్పి ఉదయ పావని ని జిల్లా ఎస్పీ రత్న సన్మానించారు. ట్రైనింగ్ అనంతరం డీఎస్పీగా శిక్షణ నిమిత్తం జిల్లాకు కేటాయించడం జరిగిందని, జిల్లాలో శిక్షణ కాలంలో ధర్మవరం, కదిరి, మడకశిర, నల్లమాడ, ఆమడగూరు ప్రాంతాలలో 25, వారాల పాటు, కేసుల ఇన్వెస్టిగేషన్ బందోబస్తు రికార్డులు పోలీసులు నిర్వహించాల్సిన విధులపై శిక్షణ పొందారు. శిక్షణ కాలం పూర్తిచేసుకుని తిరిగి వెళుతున్న ట్రైన్ డిఎస్పీ ఉదయ పావనిని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ అంటేనే ఎంతో సవాళ్లతో కూడుకున్నదని శిక్షణ కాలంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఎవరైతే బాగా కష్టపడి పని నేర్చుకుంటారో భవిష్యత్తులో ముందుకెళ్తా_రన్నారు. ట్రైని డిఎస్పి ఉదయ పావనికి అప్పగించిన ప్రాంతాలలో విధులు చక్కగా నిర్వహించి శిక్షణ కాలాన్ని పూర్తి చేసుకున్నారన్నారు. బందోబస్తు కష్టతరమైన కేసులలో కూడా బాగా పనిచేశారని, భవిష్యత్తులో కూడా ఇదే స్పూర్తితో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచిం చారు. జిల్లాలో శిక్షణ కాలంలో చక్కగా విధులు నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ ఎంతో సహ కారం అందించారని వారి సహకారం వల్లే తాను అన్ని విషయాలపై పట్టు పెంచుకోవడంతోపాటు శిక్షణ కాలాన్ని పూర్తిచేశానని ట్రైనీ డీఎస్పీ ఉదయ్ పావని పేర్కొన్నారు. అనంతరం డీఎస్పీ శిక్షణ కాలంలో నిర్వహించిన విధులు, కేసులు వంటి విషయాలను ప్రొజెక్టర్ ద్వారా స్క్రీన్ పై చూపెట్టారు.

# నగర శివారులో పులి కలకలం

- రాచానపల్లిలో సమీప తోటల్లో పులి సంచారం
- స్థానిక ప్రజలు భయభ్రాంతులు
- స్థానిక ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : రూరల్ సీఐ శేఖర్



అనంతపురం క్రైమ్ మెజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని రాచానపల్లి లో, పులి సంచారం భయభ్రాంతులకు గురిచేసింది. బిఎన్ఆర్ కాలనీ ప్రజలందరికీ అప్రమత్త మయ్యారు. బిఎన్నార్ కాలనీలో పులి వచ్చినది అని రామలింగప్ప తోటలో ఉన్నది అని కాలనీలలో ప్రజలు చిన్నపిల్లలు అందరూ జాగ్రత్తగా ఉండాలని స్థానిక ప్రజలు ఒకరు చెప్పుకున్నారు. స్థానికంగా ఉన్న రూరల్ శేఖర్ కు సమాచారం అందించగా, శేఖర్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రజలకు జాగ్రత్తలు చెప్పి, గస్తీ నిర్వహించారు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. గత కొన్ని రోజులుగా పులి సంచారం ఉందని నేడు అందరికీ, కనబడడంతో అందరూ ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. పోలీసులు చిరుత పులి లేదా పులి అయ్యుండొచ్చని స్థానికంగా ఉన్న వంకలోకి వెళ్లినట్లు స్థానిక ప్రజలు చెప్పినట్లు, సీఐ శేఖర్ తెలియజేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా గస్తీ, నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు



# పదోన్నతులు కల్పించాం..
# మెరుగైన సేవలు అందించండి

## – జిల్లా ఎస్పీ .జగదీష్

### జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పదోన్నతి పొందిన ఎస్ఐలు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: ఏఎస్సైలు నుండీ ఎస్సైలుగా పదోన్నతులు కల్పించాం. మెరుగైన విధులతో ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా ఎస్పీ .జగదీష్. సూచించారు. అనంతపురం జిల్లాలలో పని చేస్తున్న 1990 బ్యాచ్ కు చెందిన 24 మంది ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి కల్పించారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులతో కలిసి పదోన్నతి పొందిన ఎస్సైలు శుక్రవారం ఎస్పీ గారిని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యుడు మరియు ఎస్సైగా పదోన్నతి పొందిన సాకే త్రిలోక్ నాథ్ జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనతి కాలంలోనే వేగంగా పదోన్నతులు ఇవ్వడంలో జిల్లా ఎస్పీ తీసుకున్న చొరవ, కృషి పట్ల వీరంతా హర్షం వ్యక్తం చేశారు. పదోన్నతి పొందిన ఎస్సైలతో పాటు జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటం మా కర్తవ్యం

- ప్రతి సమస్యను పరిష్కరించే వరకు విశ్రమించం
- అమరావతి మాట్లాడే నైతిక హక్కు జగన్ కు లేదు
- ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించిన పరిటాల శ్రీరామ్



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** మమ్ములను నమ్మి ఆదరించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రజలకు అండగా ఉండడమే కాకుండా వారు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపించే వరకు విశ్రమించమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా పరిటాల శ్రీరామ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించగా.. కార్యక్రమాన్ని అందరికంటే ముందుగా పూర్తి చేసిన శ్రీరామ్.. అంతటితో ఆగకుండా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు మరో కొత్త ఆలోచన చేశారు. మీ సమస్య–మా బాధ్యత అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధర్మవరం పట్టణంలోని శివానగర్, కేశవ నగర్లలో ఈ కార్యక్రమాన్ని మొదటగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారీ స్పందన లభించడం పట్ల టిడిపి శ్రేణులు నూతన ఉత్సాహం పెల్లుబుకుతోంది. మొదటగా శుక్రవారం పరిటాల శ్రీరామ్ శివానగర్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. కేశవ నగర్ లో కూడా గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించాలని పరిటాల శ్రీరామ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో తమ దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని... వాటి పరిష్కారానికి కచ్చితంగా తాము కృషి చేయాల్సిన బాధ్యత ఉందని భావించామన్నారు. ఇప్పటి వరకు పింఛన్ల సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. పింఛన్లు అర్హత లేని వారికి ఎక్కువగా వస్తున్నాయని.. అలాగే అర్హత ఉండి కూడా ఇవ్వడం లేదన్నవి వచ్చాయన్నారు. హౌస్ మ్యాపింగ్ విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇప్పుడు ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఒకే రేషన్ కార్డులో ఉన్నారన్న కారణంతో.. చాలా మందికి పథకాలు అందడం లేదన్నారు. హౌస్ మ్యాపింగ్ అంశాన్ని రాష్ట్రస్థాయిలో అధికారులతో చర్చిస్తామన్నారు. అలాగే గతంలో ఇంటి పట్టాలు ఇచ్చి తర్వాత వాటిని రద్దు చేసి.. మరొకరికి ఇచ్చారన్నారు. వీటితో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా జరిగిందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు చెప్పారు. మరోవైపు అమరావతి గురించి మాట్లాడే నైతిక హక్కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కానీ, జగన్ మోహన్ రెడ్డికి కానీ లేదన్నారు. ఏడాది కాలంలో అమరావతిలో ఎంతో అభివృద్ధి జరిగిందని... అది వారు అక్కడికి వెళ్లి చూస్తేనే అర్థమవుతుందని శ్రీరామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిశే సుధాకర్, పల్లపు రవి, ధనుంజయ నాయుడు, గరుగు వెంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## టి సి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న వంశీకృష్ణ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- పిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని వంశీకృష్ణ నోబుల్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘం నాయకులు మంజుల నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని వంశీకృష్ణ నోబుల్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరిట వేధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థులను విద్యార్థులతో తల్లిదండ్రులకు కల్లబొల్లి మాటలు చెప్పి మా యొక్క పాఠశాలలోనే హాస్టల్ సదుపాయం కలదు అదే విధంగా రుచికరమైన భోజనం వసతి కలదు అని చెప్పి ఒక విద్యార్థి దగ్గర అక్షరాల 80 వేల రూపాయలు ఫీజు వసూలు చేశారన్నారు. మా పాఠశాలలో అడ్మిషన్ చేసుకుంటే మీకు ఫీజు కన్సెషన్ ఉంటుందని చెప్పి పాఠశాలలో చేరిన తర్వాత మీరు మొత్తం ఫీజు కట్టాలి అని చెప్పేసి వాళ్ళ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వంశీకృష్ణ నోబుల్ స్కూల్లో హాస్టల్లో ఒక్కడే విద్యార్థి ఉండేవాడు ఆ యొక్క విద్యార్థికి బయట హోటల్ నుండి భోజనం తీసుకువచ్చి పెడుతున్నా రని తమ ఎదుట తల్లిదండ్రులు వాపోయారన్నారు. విద్యార్థికి అన్యాయం జరిగిందని ఆ యొక్క విద్యార్థి తల్లి తండ్రి వెళ్లి అడిగితే అక్కడ ఉన్నటువంటి కరస్పాండెంట్ విద్యార్థి తల్లిదండ్రులను అసభ్య పదజాలాలతో దూషించేవారని ఆయన విమర్శించారు. ఈ జిల్లాలో ఎక్కడో కైనా వెళ్ళు ఎవరికైనా చెప్పుకో మీకు మేము టీ సి ఇచ్చేది లేదు అని విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరిస్తున్నారన్నారు. అయితే శుక్రవారం విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆ యొక్క పాఠశాల దగ్గర ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న టువంటి మండల విద్యాశాఖ అధికారి రెడ్డప్ప పాఠశాలకు చేరుకుని విద్యార్థి సంఘాల నాయకులు తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు

## టీబీ పేషెంట్లకు రెండవ నెల నిత్యవసర సరుకులు పంపిణీ

- పంపిణీ చేసిన కౌన్సిలర్ టింకర్ హుస్సేన్ భాష

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని టైలర్స్ కాలనీలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లో టీబీ రోగులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం డీ.పీ.మో.ఓ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 21 వ వార్డు కౌన్సిలర్ టింకర్ హుస్సేన్ భాష టీబీతో బాధపడుతున్న 20 మంది టీబీ రోగులకుకి రెండవ నెల నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన పౌష్టికాహారాన్ని ఎవరికి ఇవ్వకుండా మీరు తిని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని అన్నారు. వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ జయించొచ్చని సూచించారు. అలాగే మీరు వాడే బెడ్షీట్లను వేరుగా పెట్టుకోవాలని, మీకు గల్ల వస్తే ఎవరూ లేని ప్రదేశంలో ఉమ్మి వేయాలన్నారు.ఆరు నెలల పాటు తన సొంత డబ్బులతో టీబీ పేషెంట్లకు పంపిణీ చేస్తానని ఇప్పటికే రెండు నెలల కాలం పూర్తయిందని మరో నాలుగు నెలల పాటు పంపిణీ చేస్తానని తెలిపారు. ఆ దేవుడు నాకు సహకరిస్తే ఇంకా ముందుకు వెళ్తానన్నారు. అనంతరం డా.శ్రీనివాసులు, సునీల్ కుమార్ కౌన్సిలర్ హుస్సేన్ భాషని శాలువాతో పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. .ఈ కార్యక్రమంలో డా.యశస్విని, టీబీ సూపర్ వైజార్ సునీల్ కుమార్, సౌందర్య, లయ,షైక్ష, పుల్లయ్య, ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిటిని కాపాడుకుందాం...

మండల వ్యాప్తంగా కొనసాగుతున్న పోస్ట్ కార్డుల ఉద్యమం...




**రామగిరి మేజర్ న్యూస్:** భవిష్యత్తు తరాలు బాగుండాలంటే ఆర్ డి టి ని కాపాడుకుందాం అని ఆర్డిటి కన్వీనర్ పాపిరెడ్డి పల్లి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారంరామగిరి మండలంలోని కస్తూరిబాయ్ స్కూల్లందు గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని పోస్ట్ కార్డ్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిటి కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా వైద్యం ,విద్య వివిధ రకాలుగ ఆర్డిటి సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసి గ్రామస్థాయి నిరుపేదలకు అండగా నిలవాలని కోరుతూ పోస్ట్ కార్డులతో పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఢిల్లీకి పోస్ట్ కార్డులు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ రామంజి రాజేష్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు

## పీ ఫోర్ కు మార్గదర్శకులు ముందుకు రావాలి

- పేదలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడంలో కృషి చేయాలి



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి.. ఫోర్ కార్యక్రమం ధర్మవరం పట్టణం యందు 35 వార్డు సచివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పి.. ఫోర్ అంటే అట్టడుగున ఉన్న 20 శాతం మందికి ప్రభుత్వం నుంచే కాకుండా ఎలాంటి మేలు జరుగుతుంది అనే దాని గురించి వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం, పీపుల్స్ పబ్లిక్, ప్రైవేటు పీపుల్స్ భాగస్వామ్యంగా తొలి దశలో 20 లక్షల మందికి లబ్ధి చేకూరే విధంగా ప్రణాళికను రూపొందించారన్నారు. అదేవిధంగా ఆర్థిక ఉన్నత స్థాయికి ఎదిగిన వారు, కింది స్థాయిలో ఉన్న కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా రూపొందించి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ఇద్దరికీ మధ్య ప్రభుత్వం సంధానకర్తగా ఉంటుందని కూటమి ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నారాయణస్వామి, ముని స్వామి, లక్ష్మీనారాయణ, రమేష్, శ్రీనివాసులు, ప్రభాకర్ మరియు టిడిపి కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** రామగిరి 220 సబ్ స్టేషన్ యందు విద్యుత్ మరమ్మతుల పనుల కారణంగా చెన్నేకొత్తపల్లి మండలం యందు హరియాన్ చెరువు, ఎన్ ఎస్ గేట్,వెంకటం పల్లి మరియు మేడాపురం 33/11కే వి విద్యుత్ సబ్ స్టేషన్లకు 26-7-2025 వ తేదీన శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుంది.కావున రైతులు సహకరించగలరని డిఈఈ బి.లక్ష్మి నారాయణ విలేకరులకు తెలపారు.

## నేడు ప్రతిభా వికలాంగుల మహాసభ

**రామగిరి మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ప్రతిభ వికలాంగుల సొసైటీ 17వ వార్షిక మహాసభ నేడు జరుగుతున్నట్టు సొసైటీ అధ్యక్షులు నాగరాజు సీఈవో నరసింహులు తెలిపారు వారు మాట్లాడుతూ ఉదయం పది గంటల నుండి స్థానిక మహిళా శక్తి సొసైటీ ఆవరణంలో ఈ వార్షిక సభను నిర్వహిస్తున్నట్టు ప్రతిభా వికలాంగుల సొసైటీ తెలిపింది ప్రతిభా వికలాంగుల సొసైటీ నుంచి సభ్యులంతా హాజరై ఈ మహాసభని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## ఇక్కడ ప్రభుత్వ చౌక ధాన్య దుకాణం ఉందా?

-ప్రజలకు కనిపించకుండా బోర్డు ఏర్పాటు చేస్తే ఎలా?



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఇక్కడ ఫోటోలో కనిపిస్తున్నది అనంతపురం రూరల్ మండలంలోని పాపంపేట పంచాయతీలోని ఒక ప్రభుత్వ చౌక ధాన్య దుకాణం. ఈ దుకాణం ఒక రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నారు. ఇక్కడ కనీసం చౌక ధాన్య దుకాణం బోర్డు గాని, దుకాణం నెంబర్ ప్రజలకు బయటకు కనిపించదు. రేకుల షెడ్డు లోపల వైపు బోర్డు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్న సంబంధిత రెవిన్యూ, పౌరసరఫరాల అధికారులు ఈ విషయాన్ని గుర్తించినట్లు లేదు. గుర్తిస్తే ప్రజలకు కనిపించేలా దుకాణం బోర్డు ఏర్పాటు చేయాలని ఎందుకు డీలర్ కు సూచించలేదో సంబంధిత అధికారులే సమాధానం చెప్పాలి.

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య

# బలోపేతమే లక్ష్యం

### ఈ నెల 27న మాదిగ ఉద్యోగుల సమాఖ్య నియోజకవర్గ సదస్సు

### ఎంఈఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు సింగాడి దుర్గాప్రసాద్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాదిగ ఉద్యోగుల సమాఖ్య బలోపేతమే లక్ష్యంగా మాదిగ ఉద్యోగులు సమన్వయంతో ముందుకు సాగాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు సింగాడి దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 27న సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య నియోజకవర్గ సదస్సు జరుగుతున్నట్లు తెలిపారు. సదస్సుకు మాదిగ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని



కోరారు. సదస్సుకు మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు, జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ హాజరవుతున్నట్లు గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ అనంతరం మొదటిసారి జరిగే మాదిగ ఉద్యోగుల సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సదస్సులో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా గౌరవ సలహాదారులు సాకే భాస్కర్, ఉరవకొండ నియోజకవర్గం నాయకులు మీనుగ భాస్కర్, అశోక్, వంశీకృష్ణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

---

## రాష్ట్రంలో పేదరికం

# లేకుండా చేయడమే లక్ష్యం

### ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్న ముష్టూర్ లో బంగారు కుటుంబాల ఎంపికకు పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో రవి ప్రసాద్ ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 ఉద్దేశాన్ని గ్రామస్తులకు వివరించారు. పేదలకు అవసరమైనంత తోడ్పాటు అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే పీ4 విధానమని గుర్తు చేశారు. గ్రామంలో పేదలను గుర్తించి వారిని ఆర్థికంగా, సామాజికంగా పైకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపిక చేసిన బంగారు కుటుంబాలకు తమ వంతు తోడ్పాటు అందించేందుకు ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పేదింటి పిల్లలను చదివించడం, పేదల జీవన స్థితిగతులు పెంచేందుకు వారికి ఆర్థిక చేయూత అందించడం, అనారోగ్య సమస్యలతో



చితికిపోయిన కుటుంబాలకు సాయం అందించి ఆదుకోవడానికి మార్గదర్శకులు ముందుకు రావాలని కోరారు. గ్రామ సభలో 122మంది పేద కుటుంబాల వివరాలు చదివి వినిపించారు. ఇందులో బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు చర్యలు చేపడతామని ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, సచివాలయ పంచాయతీ కార్యదర్శులు, ఆశిర్ బాబు, కె. యుగంధర్, విఆర్ఓ అరుణ, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం శ్రీవాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పి హరీష్ కుమార్, గ్రామ సర్వేయర్ హెచ్. అరుణ్ కుమార్, మహిళ సంరక్షణ కార్యదర్శి, యం స్వాతి, ఉద్యాన సహాయకులు గిరీష్ కుమార్ రెడ్డి, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ సూర్యనారాయణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్‌కు గులాం... బీసీవై పార్టీకి రాం రాం

### కాంగ్రెస్ పార్టీలోకి చేరిన గౌని ప్రతాప్ రెడ్డి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** గత 2024 సాధారణ ఎన్నికల్లో బీసీవై పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన న్యాయవాది గౌని ప్రతాప్ రెడ్డి ఆ పార్టీకి రాం.. రాం చెప్పి , కాంగ్రెస్ కు గులామయ్యాడు. శుక్రవారం మధ్యాహ్నం విజయవాడలోని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జి బాధ్యతలు అప్పగించినట్లు గౌని ప్రతాప్ రెడ్డి తెలిపారు. రాయదుర్గం రైతు రక్షణ వేదికను స్థాపించి అన్నదాతల సమస్యల నివారణే ధ్యేయంగా రాజకీయ అరంగేట్రం చేసి, తనదైన శైలిలో అతి తక్కువ కాలంలో ప్రజాభిమానాన్ని చూరగొన్నట్లు



గుర్తించి పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకముంచి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు ఆయన పీసీసీ చీఫ్ షర్మిలకు, డీసీసీ అధ్యక్షులు వై. మధుసూధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొంటూ ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్, ఎన్ఎస్ యూఐ జోసెఫ్, దేవిరెడ్డిపల్లి లోక్ నాథ్ రెడ్డి, మంజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎలక్షన్ డే..

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** లోలూరు గ్రామం నందు ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం ఘనంగా ఎలక్షన్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి పునాది వేయడానికి విద్యార్థులలో విశిష్ట ప్రతిభ కనబరచాలని విద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో సమతుల్య అభివృద్ధిని సాధిస్తూ పిల్లల బౌద్ధిక, శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము అన్ని సీఈఓ ప్రతాపరెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరీ విద్యను ఆనందదాయకంగా మార్చడమే మా లక్ష్యంగా ప్రతి విద్యార్థి నేర్చుకునే శైలి, అవగాహన, సామర్థ్యానికి అనుగుణంగా నూతన విద్యా విధానం ద్వారా సాంకేతిక విద్యను ఆసక్తికరంగా మారుస్తూ వారిలో ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా బోధన విధానాన్ని రూపొందించాము.

పాఠశాల విద్యకు తోడుగా నిర్వహించే సహ పాఠ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని పాఠశాల జీవితాన్ని ఉత్తేజ భరితంగా మార్చి వారి ప్రతిభను వెలికి తీసే క్రీడా ,యోగ ,ధ్యానం, డిబేట్స్ ,క్విజ్ ,కవిత ,డ్రాయింగ్, వ్యాసరచనలు ,పెయింటింగ్ ,నృత్యాలు, గేయాలు వంటి పోటీలతో జీవితాన్ని అర్థం చేసుకుని సహపాట్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము.

ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి నాయకత్వ లక్షణాలను నేర్చుకుని విలువైన అవకాశం కల్పిస్తూ ఓటు హక్కు-ఒక గొప్ప బాధ్యత అనే కాన్సెప్ట్ తో మా పాఠశాలలో విద్యార్తులకు ఎన్నికలు నిర్వహిస్తున్నాము అన్నారు. ఈ ప్రక్రియ




ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్యాన్ని అర్థం చేసుకొని పౌర బాధ్యతను కలిగి , పాఠశాల అభివృద్ధికి కట్టుబడి భవిష్యత్తు లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు వేసే విధంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జీఎం రామసుబ్బారెడ్డి , ఏజీఎం శంకరనారాయణ , ప్రిన్సిపాల్ ఈశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

---

# దుర్గంలో విచ్చలవిడిగా సూడో పాస్టర్లు

### కులధృవీకరణ పత్రం సమర్పించాలని వీహెచ్ పీ డిమాండ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలో విచ్చలవిడిగా సూడో పాస్టర్ల అవతారమెత్తిన కొంతమంది పాస్టర్లు రెండు వర్గాలు గా విడిపోయి, తమ తమ వర్గానికి శ్మశాన వాటికలు, చర్చిల నిర్మాణానికి స్థలాలు కెటాయించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారని విశ్వహిందూ పరిషత్ రాయదుర్గం శాఖ అధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థలాల కోసం వినతిపత్రాలు ఇస్తున్న పాస్టర్లు వినతి తో పాటు తమ తమ కులధృవీకరణ పత్రాలు సమర్పించగలరా? అంటూ నిలదీశారు. వినతి పత్రాలు ఇచ్చే పాస్టర్లకు అధికారులు కూడా వినతి తో పాటు కులధృవీకరణ పత్రాలు సమర్పించేలా ఆదేశాలు జారీ చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తోందన్నారు. చట్టంపై గౌరవం, భయం లేకుండా తమ తమ కులధృవీకరణ పత్రాలతో అన్ని సౌలభ్యాలు పొందుతూ పాస్టర్లుగా చలామణి అవుతుండడం సబబు కాదని హితవు పలికారు. ధర్మాన్ని నమ్ముకుని, తమ కులాన్ని గౌరవిస్తూ కొనసాగుతున్న వారికి సూడో పాస్టర్లు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. నిజమైన పాస్టర్లు అయితే మతమార్పిడి తరువాత చట్టప్రకారం మీ కులధృవీకరణ పత్రాన్ని సరిచేసుకోవాల్సిన అవసరం ఉందనే విషయాన్ని విశ్వహిందూ పరిషత్ గుర్తు చేస్తోందన్నారు.

---

# వివిధ కేసుల్లో పట్టుబడ్డ కర్ణాటక మద్యం నేలపాలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వివిధ కేసులలో పట్టుకున్నట్టు వంటి అక్రమ కర్ణాటక మద్యం ను అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ మోహన్ సంక్షంలో సు మారు 1,76 వేలు రూపా యలు అక్రమ మద్యంను నేలపై పరిచి బొలెరోతో తొక్కిం చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఉమాబాయి సిబ్బంది పాల్గొన్నారు.

---

# బిజెపిలోకి పలువురు చేరిక



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన పలువురు యువకులు శుక్రవారం బిజెపి పార్టీ లో చేరినట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు, కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకల్ రెడ్డి హాజరయ్యారు. ఆయన యువకులకు పార్టీ కండువా కప్పి సగర్వంగా ఆహ్వానించారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు వివరించారు. అనంతరం యువకులు మాట్లాడుతూ మాకు ఇచ్చిన అవకాశాన్ని బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ చవ్వా రంగనాథరెడ్డి, ఓబీసీ ప్రోగ్రాం కన్వీనర్ చెన్న రంగనాయకులు, తాడిపత్రి రూరల్ అధ్యక్షుడు శేషానంద రెడ్డి, మాజీ రూరల్ అధ్యక్షుడు రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జే ఓబిరెడ్డి , ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మందల శివ, మొదలైనవారు పాల్గొన్నారు.

## మహిళ అనుమానాస్పద మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లాలోని గార్లదిన్నె కల్లూరు రైల్వే స్టేషన్ల పరిధిలో గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో రైల్వే ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతురాలు 30 నుంచి 35 సంవత్సరాల లోపు ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఏ ఘటనకు సంబంధించి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లుగా కేసును నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వైద్య చికిత్సల కోసం ఆర్థిక సాయం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : గత ఐదు రోజుల క్రితం చిలమత్తూరు గ్రామా నికి చెందిన నిఖిల్ అనే యువకుడు చిలమత్తూరు చెక్పోస్ట్ మధ్యలో ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడు. వైద్య చికిత్సలకై దాదాపు రూ.18 లక్షలు ఖర్చవు తుందని, కూలి పని చేసుకుని తల్లిని అక్క ని పోషిస్తూ జీవనం సాగిస్తున్న తండ్రి లేని నిఖిల్ కు శుక్రవారం చిలమత్తూరు గ్రామ వాల్మీకి నరేంద్ర మిత్ర బృందం సోదరులు బెంగళూరులోని హాస్టల్ హాస్పిటల్ పరామర్శించి, రూ.1,20,000 బాధితుడి అక్కకి అందజేశారు. వారు ఉన్న పరిస్థి తుల్లో మరో కొంత మంది దాతలు సహక రించి, పేద కుటుంబా నికి చెందిన నిఖిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడని, దాతల ముందుకొచ్చి ఆదుకోవాలని బాధిత కుటుంబం, మిత్ర బృందం సభ్యులు కోరారు.

## 31న సిపిఐ రాప్తాడు నియోజకవర్గ మహాసభను జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సిపిఐ రాప్తాడు నియోజకవర్గ మహాసభ ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు ఆ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో నిర్వహించిన రాప్తాడు నియోజకవర్గం సిపిఐ నాయకుల సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భావం నుండి పేదల పక్షాన... భూస్వామ్య, పెత్తందార్ల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తోందని తెలిపారు. ఎంతోమంది నిరుపేదలకు భూ పోరాటం ద్వారా ఇళ్ల స్థలాలు, సాగు భూములు పంపిణీ చేసిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. కార్మికుల,కర్షకుల సమస్యలపై పోరాటాలు చేసి వారి హక్కుల కోసం పోరాటం చేసి అనేక విజయాలు సాధించినట్లు తెలిపారు. సిపిఐ రాప్తాడు నియోజకవర్గ మహాసభలో మూడేళ్లలో పార్టీ చేపట్టిన పోరాటాలు, కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన, సిపిఐ నూతన కమిటీ ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. ఈ మహ సభకు నియోజకవర్గంలోని సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, మండల కార్యదర్శి రమేష్, నాయకులు రామకృష్ణ, రవి, నరేష్, ధనుంజయ, రాము, అక్కుల్లప్ప, రెడ్డప్ప, నరసింహులు, గోవిందు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించరాదు.

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము వహించరాదని పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూచించారు. శుక్రవారం పుట్టపర్తి మండల పరిధిలోని యనమల పల్లి వృద్ధాశ్రమంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని డిటిసి సూపర్వైజర్ అబిద్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి , ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము, పౌష్టికారము కొరకు రూ 6000 ఇస్తారని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు చేయుదురని వ్యక్తి గత , పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం కొనసాగించాలని, కోరారు. ఈ కార్యక్రమములో హెచ్ది రాజేశ్వరి, ఆశ కార్యకర్త అమృత, వృద్ధాశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ కాలుష్యంతో విద్యార్థులకు ఇబ్బందులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక పంచాయతీ డంపింగ్ యార్డ్ నిర్వ హణ కారణంగా వెలు వడే పొగ, దుర్గంధం, దుర్వాసన కారణంగా వందలాది మంది పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు, రోగాలకు పారిన పడుతున్నట్లు విద్యా ర్థుల తల్లిదండ్రులు ఫిర్యాదులు చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, మానసిక శారీరక వికాసాలు, ఏకాగ్రత పొందడానికి పాఠశాలల పరిసర ప్రాంతాలు ఆహ్లాదక రంగా, కాలుష్య రహంగా ఉండాల్సి ఉండగా, స్థానిక పంచాయతీ నిర్వాకం కారణంగా వెలువడే పొగ, దుర్గంధాల వలన విద్యార్థులు రోగాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది. స్థానిక పంచాయతీ సిబ్బంది నిత్యం పట్టణంలో సేకరించి వ్యర్థాలను, ప్లాస్టిక్ వస్తువులను, చెత్తా చెదారాలను, కుల్లిన ఆహార పదార్థా లను పట్టణ శివారులో గల డంపింగ్ యార్డ్ లో వేయడం జరుగు తుంది. వ్యర్థాల నుండి వెలువడే దుర్గందా లకు తోడు గుర్తుతె లియని వ్యక్తులు డంపింగ్ యార్డ్ లో నిత్యం నిప్పు పెట్టడం వలన మంటలు చెరరేగి అందులోని ప్లాస్టిక్ వస్తువులు, వ్యర్థాలు తగలబడి ఘాటైన పొగ పరిసర ప్రాంతాలను, పాఠశాల ఆవరణలోనూ విస్త రించడం వలన టీవీఎస్ పాఠశాల లోనూ, వసతి గృహం లోని వందలాదిమంది విద్యార్థులు, ఇబ్బం దులకు, రోగాలకు గురికావాల్సిన పరిస్థి తి నెలకొంది.ఈ విష యమై పాఠశాల యాజమాన్యం పంచా యతీ అధికార దృష్టికి తేగా గతంలో జాతీ య రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను, అక్కడనుండి తర లించి పాఠశాల వెనుక వైపు ఏర్పాటు చేయ డం జరిగింది. ప్రాంతం మారిన పాఠశాల సమీపాన ఉండడంతో అలాగే పరిస్థితి నెల కొని ఉందని, పాఠశాల చైర్మన్ పీవీఎస్ నాయుడు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్య పరిరక్షణ కోసం పంచాయతీ వారు డంపింగ్ యార్డ్ ను దూరప్రాంతాలకు తరలించాల్సిన అవ సరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.

# ప్రధానమంత్రిగా వరుసగా 4,078 రోజులు పాలించిన నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు

### – బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్



మడకశిర మేజర్ న్యూస్ : దేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక మైలురాయి జూలై 25, 2025న, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరుసగా 4,078 రోజులు పాలించిన నరేంద్ర మోడీ కి బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారికంగా భారతదేశ చరిత్రలో రెండవ అత్యంత ఎక్కువ కాలం ప్రధానమంత్రి గా పనిచేసిన జాబితాలో మోడీ చోటు దక్కించుకున్నారు. ఇందిరా గాంధీ (1966 నుండి 1977 వరకు 4,077 రోజులు) ను అధిగమిం చారు. ఇది ప్రధానమంత్రిగా నిరంతరాయ పదవీకాలాన్ని సూచిస్తుం దన్నారు. భారత ప్రజాస్వామ్యంలో అరుదైన అద్భుతమైన విజయని అభివర్ణించారు. రాష్ట్ర కేంద్ర స్థాయిలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వానికి అధిపతిగా ప్రధాని మోడీ దాదాపు 24 సంవత్సరాల ప్రయాణంలో ఇది ఒక మైలురాయి మాత్రమన్నారు. ఆయన పదవీకాలంలో జరిగిన మరిన్ని రికార్డులను అధిగమించే అవకాశాలు ఇంకా చాలా ఉన్నాయని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత జన్మించిన మొదటి ఏకైక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. కాంగ్రెస్‌యేతర ప్రధానమంత్రిలలో అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రి మోడీ,హిందీ మాట్లాడని రాష్ట్రం నుండి అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రి పలువురు ప్రధానమంత్రిలలో ఎన్నికైన ప్రభుత్వానికి (రాష్ట్రం ం కేంద్రం) ఎక్కువ కాలం పనిచేసిన అధిపతిగా పేరు తెచ్చుకొన్నరన్నారు.రెండు పర్యా యాలు పదవీకాలాలను పూర్తి చేసి ఏకైక కాంగ్రెస్‌యేతర ప్రధానమం త్రిగా దేశానికి పాలనను అందిస్తున్నం న్నారు. లోక్‌సభలో సొంతంగా మెజారిటీ సాధించిన మొదటి ఏకైక కాంగ్రెస్‌యేతర నాయకుడు నరేంద్ర మోడీ అన్నారు.ఇందిరా గాంధీ (1971) తర్వాత మెజారిటీతో తిరిగి ఎన్నికైన మొదటి సిట్టింగ్ ప్రధానమంత్రి మోడీ వరుసగా మూడు జాతీయ ఎన్నికల్లో గెలిచిన నెహ్రూ కాకుండా ఏకైక ప్రధానమంత్రి పార్టీ నాయకుడిగా వరుసగా ఆరు ఎన్నికల్లో గెలిచిన భారతదేశంలో ఏకైక నాయకుడిగా నరేంద్ర మోడీ నిలిచారని ఆయన పేర్కొన్నారు.

# బాబు పాలనలో మోసం గ్యారెంటీ

### – పేదలు నివసించే ప్రాంతాలను కూడా అభివృద్ధి చేసిన ఘనత వైసీపీది – నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా మోసం మాత్రం గ్యారెంటీ అని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. నగరంలోని 5,10 వ డివిజన్‌ల పరిధిలో శుక్రవారం నిర్వహించిన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసా లను వివరించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తా మని చంద్రబాబు ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్న నిజాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో వైసీపీ హయాంలో నగరంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ప్రధానంగా పేదలు నివసించే కాలనీల అభిరుద్ధికి పెద్దపీట వేశామని 5వ డివిజన్ పరిధిలో రూ. 2.21 కోట్లు,10వ డివిజన్ పరిధిలో రూ.1.5 కోట్లు ఖర్చు చేసి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.యంత్రాలు వెళ్లలేని చిన్న చిన్న వీధులలో సైతం మనుషుల చేత మెటీరియల్ తీసుకువెళ్లి సిమెంట్ రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాత్రం వైసీపీ హయాంలో గంపడు మట్టి కూడా వేయలేదని పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారని వీధులలో తిరిగితే అభిరుద్ధి కనపడుతుందన్నారు.మేము కాలనీ లకి వెళ్తే ఒక వృద్ధుడు వచ్చి ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో కనిపించారని ఇప్పటి వరకు మళ్ళీ తిరిగి చూడలేదని, మా సమస్యలు ఏమిటో కూడా పట్టించుకున్న పాపాన పోలేదని మా వద్దకు వచ్చి చెపుతున్నాడని కూటమి పాలనలో ప్రజాప్రతినిధుల తీరు ఇలాగ ఉందని మేయర్ వసీం పేర్కొన్నారు. హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శిం చారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం పాలనను నిలదీయటానికి వైసిపి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.ఆయా కార్యక్రమాలలో కార్పొరేటర్లు జయలలిత, సుమతి, దేవి, లక్ష్మీదేవి, అనిల్ కుమార్ రెడ్డి, సాకే చంద్ర, శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, చింతా సోమశేఖర్ రెడ్డి, రిజ్వాన్, ఆమర్నాథ్ రెడ్డి, శివశంకరయ్య, తిరుపాల్ రెడ్డి, తానిషా, రాధాకృష్ణ, పవన్, కాకర్ల శీనా, ఇమ్రాన్, దాదా ఖలందర్, ఉదయ్ కుమార్, రాధా యాదవ్, రాజ కుల్లాయప్ప, అశోక్,శ్రీకాంత్ రెడ్డి, ఫక్రుద్దీన్, వినయ్, లాలూ, సంజీవరెడ్డి, వెంకటరామిరెడ్డి, తరుణ్, ముత్యాల రెడ్డి పాల్గొన్నారు.



## బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం

కదిరి/ గాండ్లపెంట, మేజర్ న్యూస్:– మండలంలోని గాజులవారి పల్లి తండా పంచాయితీ, చామలగుంది పంచాయితీ, కురుమామిడి గ్రామ పంచాయతీలలో శుక్రవారం కదిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త బి.ఎస్ మక్బుల్ అహ్మద్ ఆదేశా నుసారం బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ గజ్జల రవీంద్ర రెడ్డి, మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని, ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినప్పటికీ అభివృద్ధి శూన్యమని, గత వైకాపా ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలుకు పెద్దపీట వేశారని చంద్రబాబు నాయుడు మాత్రం సూపర్ సిక్స్ అని ప్రజలకు మోసపూరిత హామీలను ఇవ్వడం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎండగట్టే విధంగా ప్రజల్లోనికి తీసుకొని వెళ్తున్నామని, సూపర్ సిక్స్ ద్వారా 14 నెలల కూటమిపాలనలో ప్రజలకు ఎంత మేరకు నష్టం వాటిల్లిందో తెలిపేందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలు బహిర్గతం చేసేందుకు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమ లో మండల వైకాపా వైస్ కన్వీనర్ వై.వీ శంకర్ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీనరసింహ గౌడ్, ఎంపీటీసీ ఇక్బాల్, డాక్టర్ ఖాజావలి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంజిఎం క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో స్థానిక ఎంజిఎం క్రీడా మైదానంలో ఎంహెచ్ జబీఉల్లా ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను మునిసిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవిఎస్ అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ ఆటలంలో జయ అపజయాలు సాధారణమైన విషయమని పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫాజిల్, జబి, హనీఫ్, సాదిక్, అన్సర్, తలహా సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు

### – మానవత్వం చాటుకున్న మానవతామూర్తులు

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం ఐ ఎమ్ ఎమ్ ఆర్గనైజేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో బెరక ఓల్డ్ ఏజ్ హోమ్ లో అనంతలక్ష్మి వయసు 50 సంవత్సరాలు అనారోగ్యంతో చనిపోయారు. ఈమె నుహిందూ స్మశాన వాటికల్లో అంత్యక్రియలు శుక్రవారం ఉదయం గరీబ్ ట్రస్టు అధ్యక్షుడు జిలాన్ భాష కి బెరక ఓల్డ్ ఏజ్ హోమ్ నుండి ఒక అనాథ అనంతలక్ష్మి చనిపోయారు ఫోన్ కాల్ వచ్చినది జిలాన్ భాష వెంటనే ఐఎం ఎం ఆర్గనైజేషన్ వ్యవస్థాపధ్యక్షుడు మహబూబాష్తా కి ఫోన్ చేసి అంత్యక్రియలు చేయాలని తెలపడం జరిగింది. శుక్రవారం నమాజ్ వేళలో అయిన ఐ ఎం ఎం మహబూబ్ బాషా గరీబ్ ట్రస్టు జిలాన్ భాష కలిసి వెంటనే హుటాహుటిన అంబులెన్స్ తీసుకొని ఓల్డ్ ఏజ్ హోమ్ కు వెళ్లి మృతదేహం తీసుకొని జేఎన్టీయూ దగ్గర ఉన్న హిందూ స్మశాన వాటికలో షబ్బీర్ హెల్పింగ్ హ్యాండ్ అధ్యక్షుడు షబ్బీర్ క్యాటరింగ్ ప్రోప్రైటర్ శామీర్ బాంబే సహాయంతో అంత్యక్రియలు పూర్తి చేశారు. ఏ కులమైన ఏ మతమైనా మనుషులంతా ఒక్కటే కులమతాలకతీతంగా మేమున్నాము అంటూ అనంతపురం నగరంలో ముస్లిం మైనార్టీ ప్రజాసంఘాలు నిరంతరముగా ప్రజాసేవే మాధవసేవ అంటూ ముందుకు వెళుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు అని అక్కడ ఉన్న కొంతమంది హర్షం వ్యక్తం చేశారు అభినందించారు. కార్యక్రమంలో హుస్సేన్ భాష చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడితే ఎమ్మెల్యే పదవి పోతుందా?

## – ఎంఎస్ రాజు, బండారు శ్రావణికి వైసీపీ నాయకుల సూటి ప్రశ్న

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలపై మాట్లాడితే మీ ఎమ్మెల్యే పదవి పోతుందా? అని టీడీపీ ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణిలను వైసీపీ నాయకులు ప్రశ్నించారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ఆరాధ్యదైవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఎస్సీ రిజర్వేషన్లో ఎంఎస్ రాజు, బండారు శ్రావణిలు ఎమ్మెల్యేలు అయ్యారన్నారు. ఎస్సీల తరఫున గెలిచిన వీళ్లు ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎంఎస్ రాజు ఒకప్పుడు కుల సంఘాల్లో నాయకుడిగా ఎదిగి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు దళిత, గిరిజనులకు అన్యాయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేశారని, అనంతపురంలో గిరిజన విద్యార్థిని తన్మయిని అత్యంత దారుణంగా హత్య చేశారన్నారు. ఈ ఘటనలపై స్పందించకపోగా దళిత, గిరిజనుల తరఫున తాము ఆందోళన చేస్తే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. జాతి బిడ్డ, గిరిజన బిడ్డకు న్యాయం చేయలేరా? అని అన్నారు. ఎస్సీ, ఎస్టీలతో ఓట్లు వేయించుకుని గెలిచి అగ్రవర్ణాలకు దాసోహం అయ్యారని విమర్శించారు. అన్యాయం జరిగిన జాతి ఆడబిడ్డకు తరఫున పోరాడుతున్న వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ప్రశ్నిస్తే తిరగనియ్యం అంటూ బెదిరిస్తారా? అని మండిపడ్డారు. దళిత జాతి చరిత్రలో ఎంఎస్ రాజు హీనుడిగా మిగిలిపోతాడని తెలిపారు. తక్షణం దళిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని, హత్యకు గురైన గిరిజన విద్యార్థిని తన్మయి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే చిరంజీవి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు గుజ్జల శివయ్య, ఎస్సీ సెల్ మాజీ నగర అధ్యక్షుడు సాకే శంకర్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస దత్త, నగర ఉపాధ్యక్షులు ఉదయ్, వినీత్, నగర కార్యదర్శి బెస్త వేణు తదితరులు పాల్గొన్నారు.



## పారిపోయిన బిసి హాస్టల్ విద్యార్థులు తిరుపతిలో ప్రత్యక్షం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని మూడో రోడ్డులోని పొట్టి శ్రీరాములు పాఠశాల నుండి గురువారం మధ్యాహ్నం సమయం లో పారిపోయిన నలుగురు బీసీ హాస్టల్ విద్యార్థులు పి. బాబు, జి. నవదీప్, కే మణికంఠ, ఎస్. మణికంఠ శుక్రవారం తిరుపతిలో ప్రత్యక్షమ య్యారు.దాదాపు 24 గంటల పాటు పారిపోయిన విద్యార్థుల ఆచూకీ కోసం జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసులు బృందాలుగా విడిపోయి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. నగరంలోని ఆర్టీసి బస్టాండు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో బృందాలుగా విడిపోయి తనిఖీలు చేశారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. బీసీ సంక్షేమ శాఖ డిడి ఆదేశాల మేరకు వార్డెన్ లు విద్యార్థుల ఆచూకీ కోసం చుట్టుపక్కల అంతా వెతికారు. వార్డెన్ మారుతి, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి గురువారం రాత్రి తిరుపతికి వెళ్లారు. నలుగురు విద్యార్థులలో ఓ విద్యార్థి శుక్రవారం తన బాబాయ్ కి చుట్టుపక్కల వ్యక్తుల సెల్ ఫోన్ నుంచి ఫోన్ చేసి రూ.30లు అమౌంట్ వేయాలని ఫోన్ చేశారు. ఆ తర్వాత ఆ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో పోలీసులు సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా తిరుపతిలో ఉన్నట్లు గుర్తించి జిల్లా పోలీసులు తిరుపతి పోలీసులకు సమా చారం అందించారు. తిరుపతి మెట్ల మార్గం ద్వారా గాలిస్తుండగా తప్పిపోయిన నలుగురి విద్యార్థులు కనిపించారు. దీంతో తిరుపతికి వెళ్లిన వార్డెన్ మారుతి, వెంట వెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలను తిరుపతి పోలీసులు అప్పగించారు. దీంతో 24 గంటల పాటు ఎంతో టెన్షన్ కు గురైన విద్యార్థులు తల్లిదండ్రుల, బీసీ హాస్టల్ వార్డెన్ ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థుల ఆచూకీ కనుగొనడం కోసం అహర్నిశలు కృషి చేసిన పోలీసులకు హాస్టల్ వార్డెన్ మస్తాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితుడికి పరామర్శ



చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండలంలోని తుమ్మ లకుంట గ్రామానికి చెందిన డీలర్ ఆదిమూర్తి గురువారం కర్ణాటక సరిహద్దు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసు కున్న నాయకులు శుక్రవారం గ్రామానికి చేరుకొని ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. పరామర్శించి చిన వారిలో చిలమ త్తూరు మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నందిశప్ప, మల్లి, కలీం, చాంద్, ఎస్సీ సెల్ మండలా ధ్యక్షుడు రామాంజి, పాపన్న, మురళి తదితరులు ఉన్నారు.

## నిత్యసురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతపురంలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న 25 మంది శానిటరీ మహిళా కార్మికులకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్.ఎస్. నిర్మలమురళి, ఉపాధ్యక్షుడు కవీన్ ఆదిత్య, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ బెనాడిక్ట, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్. జి.హేమలత సమక్షంలో పసుపు, కుంకుమ, గాజులతో పాటు చీరలను అందించారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా శానిటరీ కార్మికులకు చీరలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రి పరిశుభ్రతకు నిత్యం పాటుపడుతూ బాధ్యతగా పనులు చేస్తున్న వీరి కృషి అభినందనీయమన్నారు. వీలున్న ప్రతి ఒక్కరు ఏదైనా ఒక సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు సహాయం చేయాలన్నారు. చిన్న స్థాయిలో కార్మికుల ఉద్యోగం చేస్తున్న వారికి ఉన్నత స్థాయిలో ఉన్న వారు సహాయం చేయడం ద్వారా వారిలో మనోధైర్యం పెరిగి బాధ్యతగా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తారని గుర్తు చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరింత మందికి సేవలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సురేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిలపై సీఐ జగదీష్ జరిమానాలు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో గత కొన్ని రోజులుగా బైక్ మీద వెళు తున్న యువకులు వేగంగా వెళుతూ తమ ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారు ప్రతిరోజు నగరంలో ఇద్దరు ముగ్గురు బైక్లపై వేగంగా వెళుతూ ప్రజలకు ఇబ్బంది గురిచేస్తున్న సందర్భంగా సిఐ జగదీష్ .విస్తృత తనిఖీలు చేశారు. అనంతపురం నగరంలోని సవేరా ఆసుపత్రి వెనకాల ఆకస్మిక తనిఖీలు చేశారు. మద్యం తాగుతున్న వారిపై జరిమానాలు వేశారు.

## కాలు పోగొట్టుకున్న కార్మికుడికి న్యాయం చేయాలి



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం మండలం గొల్లాపురం పారిశ్రామికవాడలోని బ్లూ గోల్డ్ స్టీలు పరిశ్రమలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో విధి నిర్వహణలో ఉన్నటువంటి ఉత్తర ప్రదేశ్ కు చెందినటువంటి అనుప్ (23) వలస కార్మికుడికి దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో అతని ఎడమకాలు తెగిబడింది.ఈ కార్మికుడు హిందూపురంలోని ఏ ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇతడి ఎడమకాలు తొలగించడం జరిగింది. ఇది శాశ్వత అంగవైకల్యం కావడంతో కార్మికుడికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్మికుడికి భార్య బిందు దేవి, రియా (3), నిర్మలాదేవి (1) అను ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్మికుడికి యాజమాన్యం వారు చట్టప్రకారం పరిహారం చెల్లించాలని అదేవిధంగా ఈ కార్మికుడు కోలుకునే అంతవరకు జీతం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు చౌలురు రవికుమార్ , తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సిద్దగిరి సురేష్ డిమాండ్ చేశారు.

## కార్యకర్తల పట్ల చిన్న చూపు చూస్తే పార్టీ అధోగతి పాలే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఏ పార్టీ అయినా కార్యకర్తలు, నాయకుల పట్ల సరిగా వ్యవహరించకుంటే పార్టీ అధోగతి పాలవుతుందని అందుకు నిదర్శనం గతంలోని పార్టీలేనని ప్రశాంతి గ్రామం తెలుగుదేశం నాయకుడు ఆవుల సుబ్బరాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక తీరు ,లేనప్పుడు మరొక తీరుగా ఇక్కడ ప్రజా ప్రతినిధుల వ్యవహార శైలి ఉందని అందుకోసం ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు, పార్టీ పట్ల అసమ్మతి తో ఉన్నారని, ఆయన తెలిపారు. గతంలో వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడ్డ కార్యకర్తలను నాయకులను అధికారంలోకి రాగానే టిడిపి నాయకులు మరిచారని, వారికి టిడిపి లో ఎలాంటి గుర్తింపునివ్వకుండా నాయకులుగా ఎదగనివ్వకుండా, సామాన్య కార్యకర్తగానే మిగిలిపోతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన వారికి పెద్ద పీటలు వేస్తున్నారని డబ్బు, పదవుల కోసం కాకుండా పార్టీ ప్రతిష్ట కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులను కార్యకర్తలను గుర్తించాలని, తెలిపారు.గతంలో అధికారం కోల్పోయిన తరువాత కార్యకర్తలను నాయకులు ఎంతోమంది ఇబ్బందులకు గురి చేశారని, ఆ సమయంలో టిడిపి జెండాను మూసి నాయకులు వెన్నంటి తిరిగిన కార్యకర్తలను గుర్తించాలన్నారు.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత అండని, కానీ స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యకర్తలని చిన్నచూపు చూస్తే, గతంలో పార్టీలకు పట్టిన గతే పడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పుట్టపర్తి ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో బుజ్జగింపులు, డబ్బు ఎరలు, బంధుప్రీతి, బంధుత్వాలు కలిపి ఎన్నికల సమయంలో పబ్బం గడుపుకుంటున్నారని, అలాంటివి ఇకపై సాగవని కార్యకర్తలు మారితే పార్టీల తలరాతలే మారిపోతాయని ఆయన తెలిపారు.

## మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన ఉద్భవలక్ష్మి అమ్మవారు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : విశ్వా వసు నామసంవత్సరం శ్రావణ మాసం మొదటి శుక్రవారం పెన్నహోబిలం లో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకనాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శుక్రవారం వేకువ జామునే ఉద్భవలక్ష్మి అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో కొలువుదీర్చారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి మహాలక్ష్మి రూపంలో కొలువు దీర్చారు. మహాలక్ష్మి రూపంలో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారికి అర్చకులు మయూరం బాలాజీ చార్యులు విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుందురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు, భక్తులు పాల్గొన్నారు.

## నిర్మానుష్య ప్రాంతాలలో డ్రోన్ల ద్వారా నిఘా వేసిన శక్తి టీమ్స్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ .జగదీష్, ఆదేశాల మేరకు మహిళలపై నేరాలు, ఈవ్ టీజింగ్ లు జరుగకుండా ప్రత్యేక చర్యలు అనంతపురం నగరంతో పాటు బుక్కరాయసముద్రం, పరిసరాలలో ఈరోజు డ్రోన్లు ఎగుర వేశారు. బుక్కరాయసముద్రం సి.ఐ పుల్లయ్య, మహిళా విభాగం సి.ఐ వెంకటేశులు ఆధ్వర్యంలో అనంతపురం శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెట్టిన శక్తి టీమ్స్ మరియు ఆయా పోలీసులు నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కుల వద్ద ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేపట్టారు.



## మధ్యాహ్న భోజనంలో నాసిరకం గుడ్లు నాణ్యతలేని భోజనం

### - సన్నబియ్యం అన్నారు, దొడ్డు బియ్యం అన్నం పెట్టారు - పీడీఎస్‌యు నాయకుడు బాబావలి

హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్:హిందూపురం పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు సన్న బియ్యం బదులు స్టోర్ బియ్యంతోనే అన్నం పెడుతున్నారు.. విద్యార్థులకు అందించే కోడిగుడ్లు చాలా నాశిరకంగా చిన్న సైజులో అందిస్తున్నారు.. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన ప్రారంభించింది ప్రభుత్వ హాస్టల్లో కళాశాలలో సన్నబియ్యాన్ని సప్లై చేసి వాటిని విద్యార్థులకు వండి పెట్టాలని చెప్పినప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దీనికి భిన్నంగా స్టోర్ బియ్యముతో వండిన అన్నాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెడుతున్నారు.ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని కోరారు విద్యార్థినులకు ఇచ్చే కోడిగుడ్లు కూడా చాలా చిన్నవిగా ఉన్నాయి మంచి కోడిగుడ్లను సప్లై చేసే విధంగా చూడాలని.



వీరికి వంటగది లేకపోవడం వల్ల ఎక్కడో ఉండిన అన్నాన్ని తీసుకోవచ్చు కళాశాలలో విద్యార్థినీలు వడ్డిస్తున్నారు కనుక వీరికి వంటగదిని ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా కోరుతున్నాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర అనుదీప్ నందీష్ పట్టణ నాయకులు నజీర్ మహేంద్ర నవ తేజ్ పాల్గొన్నారు.

## మీ ఇంట్లో మీ పిల్లలకు ఇలాంటి భోజనం పెడతారా?

### పాముదుర్తి ప్రాథమిక హై స్కూల్ లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనంపై ఆగ్రహం వ్యక్తం చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నం మేజర్ న్యూస్: బుక్కపట్నం మండలం పాముదుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం సక్రమంగా లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి భోజనం మీ ఇంట్లో ఉన్న పిల్లలకు కూడా పెడతారా అని మధ్యాహ్నం భోజన ఏజెన్సీ నిర్వాహకుల పైన అక్కడున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుల పై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. మారాల పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ఆ పాఠశాల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడే సమీపంలో ఉన్న పాముదుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించే మధ్యాహ్న భోజనం చాలా అధ్వాన్నంగా ఉన్నట్లు విద్యార్థులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ఫోన్ ద్వారా తెలియజేశారు. వెంటనే ఆ పాఠశాలను ఎమ్మెల్యే విజిట్ చేసి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందించే అన్నం ,ఆకుకూర పప్పు చాలా నీళ్లగా ఎంతో అధ్వాన్నంగా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలాంటి ఆహారం పిల్లలకు ఇకపై పెట్టవద్దని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట నరసమ్మను మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులు గిరిప్రసాద్ పిలిచి తీవ్రంగా మందలించారు. అన్నం, ఆకుకూర పప్పు ,కోడి గుడ్డు,మజ్జిగ తో కూడిన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని , ఇలా అయితే ఎలా అని ప్రశ్నించారు. మీకు చేతకాకపోతే చెప్పండి లమధ్యాహ్న ఏజెన్సీని రద్దుచేసి మరొకరికి అప్పగిస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు అందించే ఆహారం సక్రమంగా ఉందా లేదా అనే విషయాన్ని కనీసం పాఠశాల హెచ్ఎం పర్యవేక్షణ చేయకపోవడాన్ని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.



పాఠశాలలో చదివే పేద విద్యార్థులందరూ మన మన పిల్లలే కదా మన ఇంట్లో మన పిల్లలకు కూడా ఇలాంటి ఆహారం పెడుతామా అని ప్రశ్నించారు. మన ఇంట్లో మన పిల్లలకు మంచి ఆహారాన్ని ఇస్తామో అలాంటి భోజనమే పాఠశాలలో కూడా నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలకు మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. అనంతరం 7వ తరగతి పాఠశాల విద్యార్థులకు ఇండియా భౌగోళిక పరిస్థితులపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక పాఠ్యాంశాన్ని బోధించారు. ఎమ్మెల్యే బ్లాక్ బోర్డుపై జాతీయ పక్షి నెమలి బొమ్మను వేసి విద్యార్థులతో జాతీయ పక్షి నెమలి చిత్రలేకాన్ని విద్యార్థులతో వేయించారు. మీకు మంచి ఆహారాన్ని భోజనం పెడుతున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను , పౌష్టికాహారాన్ని అందిస్తోందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు.

## సొల్లాపురం వైసిపి కార్యక్రమానికి తరలిరండి - పాటిల్ బ్రహ్మానంద రెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : నేడు శనివారం మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సానుభూతిపరులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కనేకల్ మండలం సొల్లాపురం గ్రామము నందు సాయంత్రం 3గంటలకు నిర్వహిస్తామన్నారు. కావున ఎంపీపీ వైస్ ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అనుబంధ విభాగం అధ్యక్షులు బిటి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎంఈఎఫ్ నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎంఈఎఫ్) కళ్యాణ దుర్గం, రాయదుర్గం నియోజకవర్గ సదస్సును ఈనెల 27న ఉదయం 10 గంటలకు కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఉపాధ్యాయ భవన్ లో సదస్సు కరపత్రాలను ఎంఈఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మన్నెపాకుల రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మాదిగ ఉద్యోగుల సమాఖ్యను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఈనెల 27న మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి భిక్షాలు , జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్ కళ్యాణదుర్గం సదస్సుకు వస్తున్నారన్నారు. మాదిగ ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణస్వామి, నగర అధ్యక్షులు నాగభూషణ పాల్గొన్నారు.





## ఎస్సీ, ఎస్టీలపై దాడులు నిరసిస్తూ 30న మహా ధర్నాను విజయవంతం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన దాడులకు నిరసనగా ఈనెల 30న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము మహా ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, కౌంటర్ కేసులు ప్రతి ఎస్సీ ఎస్టీ కేసుకి నమోదు చేస్తున్నారన్నారు. చార్జ్ షీట్లు వేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. మహా ధర్నాకు ఉమ్మడి జిల్లాలోని దళితులు, ఉద్యోగ సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నెరమెట్ల ఎల్లన్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు, బండారు కుళ్లాయప్ప ,సబ్ డివిజనల్ కమిటీ సభ్యులు, ఎమ్మెస్ ఎఫ్ నగేష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, బాణశి, సీనా యువజన నాయకులు, బండారు చంద్ర శేఖర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఆర్పిఎస్, దిమ్మగుడి రామాంజనేయులు, ఎంఆర్పిఎస్ నాయకులు చిన్న పెద్దన్న, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు చెన్నంపల్లి ఓబులేష్ సార్ , చిన్న ఆంజనేయులు జై భీమ్ సేన నాయకులు, బంగి ఓబుళపతి అప్ప జిల్లా అధ్యక్షులు, బడికి రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు,వరప్రసాద్ విద్యార్థి నాయకులు, మండల పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

### – రచ్చబండ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో మాట మంతి



కదిరి/గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని సోమయాజులపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకొని శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని స్థానిక గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి మాటామంతి కార్యక్రమం చేపట్టి కూటమి ప్రభుత్వం అందిస్తున్న టువంటి సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్య క్రమాలను గురించి ఎంఎల్ఏ వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాబు రావు, మండల కన్వీనర్ సీఎం కొండయ్య, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, భాజపా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, సర్పంచులు శివప్ప నాయుడు, చంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ గంగరాజు,మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్ర రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి (రాము), మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, బోర్ వెల్స్ రవి, దోనికొండ ఆనంద్, కటారుపల్లి వేణుగోపాల్ రెడ్డి,నరసింహులు (చిన్నోడు),అక్రమ్ బాషా,దాసిరెడ్డి, సూర్యశేఖర్ రెడ్డి బుసనగారి,మాజీ కో ఆప్షన్ సికిందర్,ఐ టీడీపీ పవన్ , మోహన్ కృష్ణ, నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన పుట్టపర్తి ఆర్డిఓ



కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బండ్లపల్లి క్లస్టర్ పరిధిలోని మండల పరిషత్, ఆదర్శ ప్రాథమిక పాఠశాల, యర్రపల్లి జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల, బండ్లపల్లి పాఠశాల లను శుక్రవారం మండల తహసీల్దార్, విద్యాశాఖాధికారి లతో కలిసి పుట్టపర్తి రెవిన్యూ డివిజన్ అధికారిణి సువర్ణ ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. యర్రపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఉదయం 9.00 గంట లకు సందర్శించారు. పాఠశాల అసెంబ్లీ నిర్వహిస్తున్న విధా నాన్ని ఆర్డీవో పరిశీలించారు. అనంతరం విద్యార్థు లతో ముచ్చటించారు. అనంతరం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల, బండ్లపల్లిని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. 3వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ప్రతి తరగతిని సందర్శించి విద్యార్థుల విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిం చారు. విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాల సాధనకు సంబంధించి ఉపాధ్యాయులకు సూచనలు జారీ చేశా రు. పాఠశాల గ్రంథా లయాన్ని సందర్శించి, గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీ లించారు. ఈ సందర్భన లో రెవిన్యూ డివిజన్ అధికారిణి సువర్ణ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు సమయపాలన పాటించాలి : ఎంపీపీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల అధికారులు సర్వసభ్య సమావేశానికి నిర్దేశిత సమయంలో హాజరు కావాలని అధికారుల తీరుపై ఎంపీపీ రమణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం ప్రారంభమై గంట గడుస్తున్న అధి కారులు వస్తూనే ఉన్నారని, మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి నిర్దేశిత సమయంలో హాజరు కావడానికి నిర్లక్ష్యం ఏమిటని ఎంపీడీవో రఘునాథ్ గుప్తను ప్రశ్నించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల వద్ద మరుగుదొడ్లు నిర్మించాలని వైస్ ఎంపీపీ నారాయణస్వామి ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ దృష్టికి తీసుకువెళ్లారు పై అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఐహెచ్ఎల్ మరుగుదొడ్లు కొరకు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆర్డబ్ల్యూఎస్ అధికారిని కవిత దృష్టికి తీసుకువెళ్లగా సంవత్సర కాలంగా ఎటువంటి లబ్ధిదారులు ఎంపిక జరగలేదన్నారు. పై స్థాయి అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్తామని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. అల్లు గుండు పంచాయతీ యందు స్ట్రీట్ లైట్ ల కొరకు పోల్సాన్లు మంజూరు చేయాలని కార్యదర్శి విజయ్ కుమార్ విద్యుత్ శాఖధికారి జనార్ధన్ ను కోరగా పై స్థాయి అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉబిచెర్ల నూతన సచివాలయం ముందు ఉన్న చెత్తను తొలగించేందుకు సహకరించాలని ఎంపీపీ రమణారెడ్డిని కార్యదర్శి నాగేశ్వరెడ్డి కోరగా ఎంపీపీ రమణారెడ్డి స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా నిర్మించిన తలమర్లవాండ్లపల్లి. పై సచివాలయాల యందు ఉన్న సమస్యలను



అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు సంబంధిత కార్యదర్శులు. వాటి సమస్యను వెంటనే పరిష్కరించేలా సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు హాజరై ప్రభుత్వ పథకాలను క్షుణ్ణంగా చదివి వినిపించారు. ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో సంబంధిత ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సమయపాలన పాటిస్తూ ప్రజలతో మమేకమై గ్రామస్థాయి లో గల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుండాలన్నారు. తహసిల్దార్ జమానుల్లా ఖాన్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా విచ్చేసిన తనకు మీ గ్రామస్థాయి నుండి గల భూ సమస్యలపై తమను సంప్రదించాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైద్యశాఖ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, ఇరిగేషన్, , వెటర్నరీ, ఆర్ అండ్ బి, ఆర్టీసీ, హౌసింగ్, ఉపాధి హామీ, పోలీస్, అటవీశాఖ అధికారులతో పాటు తదితర శాఖ వారు హాజరై ప్రభుత్వం నుండి తమ శాఖ ద్వారా వచ్చే పథకాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

## అక్రమ కేసులతో అనేక ఇబ్బందులకు గురి చేశారు

### – పెద్దారెడ్డి అతని కుటుంబాన్ని తాడిపత్రిలోకి అడుగుపెట్టనిచే ప్రసక్తే లేదు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ



అనంతపురం మేజర్ న్యూస్: గత ఐదేళ్ల కాలంలో కనీసం నిబంధనలను పాటించకుండా పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి నువ్వు వ్యవహరించిన తీరు ఎలాంటిదో రాష్ట్రం మొత్తం తెలుసునని రాష్ట్రమాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ ధ్వజమెత్తారు. శు క్రవారం ఆమె ప్రత్యేకంగా మీడియా సమావేశాన్ని నిర్వహించి మాజీ ఎమ్మెల్యే పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బిఎస్ త్రీ వాహనాల మీద పెట్టిన కేసుల్లో ట్రాన్స్పోర్ట్ ఆక్ట్ కాకుండా పోలీసు అధికారుల ద్వారా ఐపిసి ఆక్ట్ పెట్టించి ఒకటే కంటెంట్ మీద వందల సంఖ్యలో కేసులను నమోదు చేసి అనేక ఇబ్బందులకు గురిచేసిన నీచమైన చరిత్ర పెద్దారెడ్డిదని ఆమె మండిపడ్డారు. జరిగిన ఒక అంశానికి సంబంధించి కేసు నమోదు చేయకుండా ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క కేసును నమోదు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన వైనం అతనిదని మండిపడ్డారు. గతంలో తాడిపత్రి డిఎస్పీగా వ్యవహరించిన చైతన్య నీకు తొత్తుగా పనిచేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. జేసీ ప్రభాకర్ రెడ్డి అనేకసార్లు తన మీడియా సమావేశంలో తెలుగుదేశం ప్రభుత్వం వల్ల తాను నష్టపోలేదని కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వల్ల అనేక ఇబ్బందులకు గురయ్యానని ఆయన చెప్పిన మాటలను వక్రీకరిస్తావా అంటూ ప్రశ్నించారు. నీకు చదువు లేదు జ్ఞానం లేదు ఇష్టానుసారంగా మాట్లాడడం సబబు కాదని స్పష్టం చేశారు. వాహనం దొంగ రిజిస్ట్రేషన్ జరిగితే దానికి సంబంధించి సంబంధిత యజమానిపై కేసు పెడతారు అలా కాకుండా మొత్తం ఫరం మీదనే కేసు నమోదు చేస్తారా అంటూ తీవ్రంగా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అక్రమంగా జెసి ప్రభాకర్ రెడ్డి ఇంటికి కొడవళ్లతో వచ్చిన నీమీద కనీసం కేసు కూడా నమోదు చేయలేదని దీంతో నువ్వు వ్యవహరించిన తీరు ఎలాంటిదో ఈపాటికి అర్థం అయిందని స్పష్టం చేశారు. ఇప్పుడు ఏదో ప్రభుత్వ ఉద్యోగులపై ప్రేమను చూపిస్తున్నావ్ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అధికారులను కొట్టిన విషయాలను మరిచిపోయావా అంటూ ప్రశ్నించారు. నువ్వు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఎన్ని శ్రీరంగనీతులు చెప్పిన నిన్ను మాత్రం నీ కుటుంబాన్ని మాత్రం తాడిపత్రి పట్టణంలోకి రాణిచ్చేదే లేదంటూ ఆమె తెలిపారు.

## ఏడాది కూటమి పాలనలో ప్రజా వ్యతిరేకత..

### – వైసిపి మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి

తనకల్లు, మేజర్ న్యూస్ :ఏడాది కూటమి ప్రభు త్వం పాలనలోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని వైసిపి మండల కన్వీనర్ అశో కవర్ధన్ రెడ్డి పేర్కొ న్నారు. వైఎస్సీపీ కదిరి నియోజవర్గం సమన్వ యకర్త బిఎస్ మక్బూ ల్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను, వైఫల్యా లను ప్రజలకు వివరిం చేలా మండల కన్వీ నర్ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవా రం మండలంలోని ముండ్లవారిపల్లి, దండువారిపల్లెలలో బాబు షూరిటీ .. మోసం గ్యారెంటీ కార్య క్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామాలలో వైకాపా నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకాలు అందాయి? గత వైకాపా ప్రభుత్వ పాలన బాగుందా? ప్రస్తుత కూటమి ప్రభుత్వం పాలన బాగుందా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కన్వీనర్ మాట్లాడు తూ కూటమి ప్రభు త్వం ఏర్పడి 13 నెల లు దాటిన రైతులకు అన్నదాత సుఖీభవ పథకము అందలేద న్నారు. అంతేకాకుండా ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ.1500 లు అందిస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేద న్నారు. తల్లికి వందనం లో కూడా అర్హులకు కోతకోశా రన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన చేయ కుండా కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి , సర్పంచ్ రామ చంద్రారెడ్డి, ఎంపీటీసీ వెంకటసుబ్బమ్మ, ఉప సర్పంచ్ నిర్మలమ్మ, కల్పన, సుమంతమ్మ, స్థానిక నాయకులు సోమశేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, మధు సూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మహదేవ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పారేసు ,రెడ్డప్ప రెడ్డి , వెంకటేష్, రమేష్ నాయక్, హరి నాయక్ సీనియర్ నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీ వరెడ్డి, బాలిరెడ్డి, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి , శివశంకర్ రెడ్డి, అబ్దుల్ రసూల్, కొండకమర్ల ముస్తఫా, రెడ్డి పీరా, హరినాథ్ రెడ్డి, రమణ, సూర్యనా రాయణ, నరేంద్ర , భయ్యా రెడ్డి, విశ్వ నాథరెడ్డి, తాహిర్, ఇక్బాల్ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.






## ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధరించండి

మడకశిర, మేజర్ న్యూస్: పేద ప్రజలను అనాధ పిల్లలను ఆదుకుంటున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించాలని స్థానిక పట్టణంలో సిపిఐ తాలూకా కార్యదర్శి పవిత్ర అదేవిధంగా హరే సముద్రం నరసింహమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులతో కలిసి ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. . ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి బాలికల హైస్కూల్ నుండి తపాలా కార్యాలయం వరకు వారు ర్యాలీగా వెళ్లారు. అనంతరం విద్యార్థులు రాసినటువంటి పోస్ట్ కార్డులను పోస్ట్ బాక్స్ లో వేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి పవిత్ర మాట్లాడుతూ, కేంద్ర మంత్రి అమిత్ షా కు పోస్ట్ కార్డులు ద్వారా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్నటువంటి ఆర్డిటి కీ సంబంధించి న నిధులు రావడాన్ని నిలిపివేయడం చాలా బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద వర్గానికి చెందిన విద్యార్థులకు విద్య వైద్య మరియు ఆరోగ్య కోసం అహర్నిశలు పరితపిస్తున్నటువంటి ఆర్డిటికీ వచ్చే నిధులను నిలిపివేయడం పేద పిల్లలను అన్యాయం చేసినట్లు అవుతుందన్నారు. ఈ ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించాలని కోరుకుంటూ ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగిందని ఆమె తెలిపారు.. ఈ కార్యక్రమానికి జీవిక సంస్థ యోగానంద, గోవిందప్ప కన్యాకుమారి, పాఠశాల విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉందని ఎస్పీకి వినతిపత్రం సమర్పించిన విప్లవ యువజన సంఘం అధ్యక్షుడు వడ్డే వెంకటేష్



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : విప్లవ యువజన సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షుడు వడ్డే వెంకటేష్ తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని పేర్కొంటూ అనంతపురం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. గత కొన్ని రోజులుగా కొంత మంది అనుమానాస్పద వ్యక్తులు తన గురించి సమాచారం సేకరిస్తూ తిరుగుతున్నారని, "వెంకటేష్ ఎవరు?", "ఏం పని చేస్తాడు?", "అతని దినచర్య ఏంటి?" వంటి ప్రశ్నలతో అన్వేషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జూలై 24వ తేదీ గురువారం ఉదయం 9.50 నిమిషాలకు కొంతమంది వ్యక్తులు వెంకటేష్ కు తెలిసిన ఒక కార్యాలయానికి వెళ్లి, "వడ్డే వెంకటేష్ ఎక్కడ ఉంటాడు?" అని అక్కడి సిబ్బందిని ప్రశ్నించినట్టు సమాచారం. అంతేకాకుండా, కర్నూలు జిల్లా మద్దికేర పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ విజయ్‌కుమార్ కూడా తన గురించి ప్రత్యేకంగా విచారణ జరుపుతున్నట్లు సమాచారం లభించిందని వెంకటేష్ వెల్లడించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో తన ప్రాణాలకు , కుటుంబ సభ్యుల ప్రాణాలకు ముప్పు ఉందని భావించి, తనను రక్షించాలని కోరుతూ ఎస్పీకి అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వినతిపత్రం సమర్పణలో సీపీఐ ఎంఎల్ (లిబరేషన్) జిల్లా కార్యదర్శి వేమన, అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షులు టీవీఎస్ వల్లి పాల్గొన్నారు.

## సీపీఐ రెండవ మహా సభలను జయప్రదం చేయండి

నల్లమాడ, మేజర్ న్యూస్ :భారత కమ్యూనిస్టు పార్టీ రెండవ మహా సభలు ఈనెల 31, ఆగస్టు1 వ తేదీన సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సిపిఐ రెండవ మహాసభను విజయవంతం చేయా లని సీపీఐ మండల కార్యదర్శి వలిపి వెంకటరమణ పిలుపు నిచ్చారు. శుక్రవారం సిపిఐ మండల కేంద్రం లోని సీపీఐ కాలనీలో రెండవ మహాసభ పోస్టర్లు విడుదల చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలు తరలి వచ్చి విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు నాగేం ద్ర, గంగాధర తది తరులు పాల్గొన్నారు.



### విద్యుత్ కార్యాలయం ఎదుట

# అడ్డగోలుగా వెలుస్తున్న అక్రమ దుకాణాలు

**- పట్టించుకోని అధికారులు**



పరిగి మేజర్ న్యూస్ : పరిగి మండల కేంద్రంలో విద్యుత్ కార్యాలయం ముందర ఇబ్బడి ముబ్బడిగా దుకాణాలు వెలుస్తున్నాయి. హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు దుకాణాలు చికెన్ షాపులు తదితర కార్యకలా పాలు నిర్వహించే వారంతా ఒక సిండికేట్‌గా మారి ఈ ప్రాంతాన్ని కొద్ది కొద్దిగా ఆక్రమించుకొని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి దుకాణాలు ఏర్పాటు చేసుకొన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఆక్రమణ చేసుకొన్న స్థలాలకి ఎటువంటి దస్తవేజులు లేవు ప్రభుత్వ స్థలాన్ని ముక్కలు ముక్కలుగా ఆక్రమించుకొని ఎవరికి వారే దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వీరిపై ఎవరికి అజమాయిషి లేకుండా పోయింది. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అధికారుల అనుమతులు లేకుండా ప్రభుత్వానికి ఎటువంటి రుసుము చెల్లించకుండా ఈ విధంగా ఆక్రమణలకు పాల్పడుతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. రైతు బజార్లో కూరగాయలు అమ్ముకునే వారినుండి ఎనిమిది వేల రుసుము మార్కెటింగ్ శాఖ తీసుకుంటుంది వారికి ఎలాంటి సదుపాయాలు లేకుండానే.కానీ ఇక్కడ అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేసుకొన్న వారికీ మాత్రం నీటి కనెక్షన్లు, విద్యుత్ సదుపాయం అన్ని అధికారులు కనుసన్నల్లోనే అని నిర్మొహమాటంగా అని చెప్పేయచ్చు విద్యుత్ శాఖ మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తుంది, అసలు విద్యుత్ శాఖ కార్యాలయం కనబడని విధంగా అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేసుకొన్నా విద్యుత్ శాఖ వారు అక్రమణదారులని కనీసం మందలించిన దాఖలాలు లేవు. ఇలా రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోవడం వలన ట్రాఫిక్ సమస్య కూడా చాలా ఎక్కువ అయినా అధికారులు పట్టించుకోరు ఆక్రమణలు తొలగించరు. ఆక్రమణ దారుల నుండి అధికారులు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాబట్టి అక్రమణ దారులను అధికారులు వెంటనే అక్కడ నుండి దుకాణాలు ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని అక్రమ షాపులను తొలగించడమే కాకుండా అవి ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించిన వారిపై అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిన వారిపై నీటి కొళాయి కనెక్షన్లు ఇచ్చిన వారి పై కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై అనుచిత వ్యాఖ్యలు తగవు

**- వైసీపీ సమన్వయకర్త ఈర లక్కప్ప బేషరతుగా క్షమాపణలు చెప్పాలి**

**- క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు, నరేష్ బాబు, నాయకులు**

మడకశిర మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామపంచాయతీ లో సిసి రోడ్లు, పశువుల త్రాగు నీటి తొట్టెలు, అదేవిధంగా మరెన్నో అభివృద్ధి పనులను చేపడుతున్నారని క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు అదేవిధంగా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ స్వగ్రామమైన గౌడనహల్లి గ్రామపంచాయతీ జమ్మాని పల్లి,,తురక వాండ్ల పల్లి గ్రామాలకు మీరు వచ్చి అక్కడ అభివృద్ధి జరిగిందో లేదో ప్రత్యక్షంగా చూసి అప్పుడు విమర్శలు చేయండన్నారు. జరిగిన అభివృద్ధిని కూడా మీరు ఒక సమన్వయకర్త పదవిలో ఉంటూ ప్రజలకు ఎటువంటి మెసేజ్ ఇస్తున్నట్లు ఒక ప్రజాస్వామ్యపద్ధంగా ప్రజల్లో ఉన్నప్పుడు మీరు మాట్లాడేటువంటి మాటలు చాలా క్లుప్తంగా ప్రజలకు అర్థవంతమయ్యే భాషలో ఉండాలన్నారు అటువంటి విధానాన్ని మీరు మర్చిపోయి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దుర్భాషలాడడం ఇది సమంజసం కాదని నాయకులు హెచ్చరించారు. నియోజకవర్గంలో 50 రూపా యలు కూడా అభివృద్ధి జరగలేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి దాదాపు పది,710 కోట్ల రూపాయలను తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కె దక్కుతుందన్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలో ఎన్నో ఫ్యాక్టరీలను ఏర్పరిచి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారన్నారు. ఎవరో రాసి ఇచ్చినటువంటి స్క్రిప్ట్ ద్వారా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పేరు పొందాలని మీరు నోటికి వచ్చినట్లు మాట్లాడితే అభాసుల పాలు అయ్యేది మీరే మీతోటి ఉన్నవారే మీ సమన్వయకర్త పదవికి పోటీ పడుతున్నారు అలాంటప్పుడు మీరు సమాజం పట్ల గౌరవ ప్రదమైన భాషను మాట్లాడాలి అభివృద్ధిపై ఒక సమన్వయకర్తగా పలు సూచనలు సలహాలు ఇవ్వండి అంతే కానీ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై వ్యక్తిగత విమర్శలు చేస్తే మాత్రం సహించేది లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా మీ సమన్వయకర్త పదవిని కాపాడుకోవడం కోసం ప్రయత్నం చేయండి కూటమి ప్రభుత్వంపై విమర్శలు ఆపండి అభివృద్ధి కి సహకరించా లని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మడకశిర క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు, కో కన్వీనర్ గంగాధర్, టీడీపీ యువ నాయకులు నరేష్ బాబు, నరసింహమూర్తి, సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డిటికీ మద్దతుగా పోస్ట్ కార్డుల ఉద్యమం




అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని మహమ్మదాబాద్ జిల్లా పరిషత్ పి మస్తాన్ రెడ్డి ఉన్నత పాఠశాల, జెకె పల్లి తుమ్మల జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులు శుక్రవారం ఆర్డిటి సంస్థకు మద్దతుగా పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ సంద ర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ. మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కు పోస్ట్ కార్డులు రాసుకొని ర్యాలీగా వెళ్లి పోస్ట్ ఆఫీస్ బాక్స్ లో వేశా రు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్ల డుతూ విద్యారంగానికి సహాయం అందించ డంలో ఆర్డిటి పాత్ర కీలకమని, జిల్లా వ్యాప్తంగా పోస్ట్ కార్డు ల ఉద్యమంలో విజయవంతం చేయ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్డిటి అభిమాన సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## భావోద్వేగానికి గురి అయిన మాజీ మంత్రి రఘువీరా దంపతులు

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి తల్లి నరసమ్మ కావేరప్ప వర్ధంతి సందర్భంగా శుక్రవారం గ్రామంలోని వారి సమాధులకు రఘువీరా దంపతులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రఘువీరా తన తల్లిదండ్రుల సమాధుల వద్ద భావోద్వేగానికి గురవుతూ కన్నీటి పర్యంతమయ్యారు.





## ప్రజలను మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం – మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వైయస్సార్సీపీ మండల కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బాలేపల్లి తండా సర్పంచ్ సోనాలమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రబాబు షూరిటి..మోసం గ్యారంటీ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి విచ్చేశారు. క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి ప్రభుత్వ మోసాలను వివరిం చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు. కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ ఆదేశానుసారం కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా బాబు షూరిటీ –మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామని, ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో 50% కూడా అమలు చేయలేదనీ, వైయస్సార్సీపీ అధి కారంలో ఉన్నప్పుడు గడిచిన సంవత్సరం కాలంలోనే దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో వారి కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 90 శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత వైసీపీ దే అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో

హైటెక్ రమణ నాయక్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆనంద్ రెడ్డి,ఎంపిటిసి రమణారెడ్డి, వైస్ కన్వీనర్లు సోమిరెడ్డి, రఫీ, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు ఆదిమూర్తి, గోవింద రెడ్డి,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, మండల జనరల్ సెక్రటరీ లు సలీం, లక్ష్మీపతి, కృష్ణ నాయక్, సెక్రటరీ కృష్ణమూర్తి, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ కన్వీనర్ ఖాదర్ వలి, ఎస్టీ సెల్ కాంసెన్సీ కన్వీనర్ హైటెక్ రమణ,నానే నాయక్,రాము నాయక్, గోపాల్ నాయక్, సూర్యనారాయణ నాయక్, వస్పత్ నాయక్, మునిస్వామి, రమేష్ నాయక్, బాలకృష్ణ నాయక్,మహేంద్ర నాయక్,శశికుమార్ నాయక్,ప్రవీణ్ నాయక్,జగన్ నాయక్,వినోద్ నాయక్,బాలాజీ నాయక్,రాజు నాయక్, తాజుద్దీన్, రియాజ్, ఇస్మాయిల్,నల్లచెరువు గ్రామ కన్వీనర్ జేసిబి సూర్య శేఖర్ రెడ్డి, కొత్తపల్లి గ్రామ కన్వీనర్ వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయ అన్నసంతర్పణకు బియ్యం విరాళం



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని డి. కొండాపురం గ్రామంలో ఆదివారం శ్రీపల్లకి రంగనాథస్వామి దేవాలయంలో స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు భక్తమండలి సభ్యులు రామ్మూర్తి, హనుమంతు, అంజనేయులు, గంగాధర, వెంకటేశులు, నాగరాజు, చంద్రన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్న సంతర్పణ కోసం రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప శుక్రవారం 8 పాకెట్ల బియ్యం వితరణ గావించినట్లు వారు తెలిపారు. కుల, మత రాజకీయాలకు అతీతంగా అడిగిన తక్షణం తనవంతు సహాయం చేస్తున్న బండి కిష్టప్పకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవాసమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారు రవిచంద్ర, మీడియా సలహాదారు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు ఆజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి, లాలెప్ప, విశ్రాంత ఉద్యోగి గోపాల్, గాజుల భీమరాజు పాల్గొన్నారు.

## రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే





శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ పరిధిలోని పుట్లూరు,యల్లనూరు మండలాలలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శుక్రవారం పర్యటించారు. బొప్పేపల్లి, కుమ్మనమల, మడ్డిపల్లి, సంజీవపురం, సుబ్బరాయసాగర్ డ్యాం, చెరువులు కాలువలను ఎమ్మెల్యే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆయకట్టు యల్లనూరు మండలం బొప్పేపల్లిలో చెరువుకు నీరు రావాలన్నది ప్రజల చిరకాల కోరికను నెరవేర్చేందుకు కాలువలను పరిశీలించడం జరిగిందన్నారు. రూ.3.58 కోట్లతో సుబ్బరాయ సాగర్ డ్యాం నుంచి 29వ డిస్ట్రిబ్యూటరీ కాలువ, జాజికొండ వాగు, బొప్పేపల్లో వరకు మరమ్మత్తులకు ఆమోదం తెలిపిందన్నారు. అంచనా వేసి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం కనీసం చిన్న మరమ్మత్తులు, గేట్లకు గ్రీజు, కంప చెట్లు కూడా తొలగించిన పాపాన పోలేదన్నారు. వైసీపీ హామీలు కేవలం పేపర్ల వరకే పరిమితమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది దాదాపు 150 రోజుల పాటు నీటిని అందించడమే కాకుండా 20 రోజులు ముందుగానే నీరు తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 95వ కిలోమీటర్ వద్ద పెద్ద లోయలో బండరాయి కాలువలో పడినప్పటికీ యుద్ధ ప్రాతిపదికన తొలగించి పుట్లూరు మండలానికి నీరు అందించామన్నారు. చింతకుంట వద్ద అర్ధరాత్రి కాలువకు గండిపడి తెగిపోతే ఆ సమయంలో వెళ్లి మరమత్తు పనులు చేపట్టమన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి చెరువుకు ప్రతి ఆయకట్టుకు నీరు అందించాలని ధ్యేయంతో ప్రజా ప్రతినిధులుగా పనిచేస్తున్నామన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో 80శాతం హామీలను అందించి ప్రజల్లోకి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. నియోజకవర్గ హామీని నెరవేర్చి దిశగా ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. సెప్టెంబర్,అక్టోబర్ నెలలో నీరు వచ్చే అవకాశం ఉందని రైతులకు సాగునీరు త్రాగునీరు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రూ. 36 లక్షలతో క్లియరెన్స్ మరమ్మత్తుల పనులు చేపడుతున్నా మన్నారు. ముఖ్యంగా పుట్లూరు,యల్లనూరు మండలాలలో 80శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నారన్నారు. ఫ్యాక్షన్ ను పారద్రోలి రైతన్నలకు అండగా నిలిచే దిశగా అడుగులు వేస్తున్నానని రైతుల చిరకాల కోరికలు నేను సైతం భాగస్వామ్యమైనందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈఈ పార్థసారథి ఎస్ఈ సుధాకర్,ఎమ్ఐఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి,డీఈ సత్యనారాయణ,జేఈ శ్రీనివాసులు,టీడీపీ నాయకులు మండల కన్వీనర్ బాల రంగయ్య , జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గరికపాటి సుదర్శన్ నాయుడు, జీసీ.రామానాయుడు ,చెన్నారెడ్డి , శ్రీనివాసులునాయుడు, సత్యం రెడ్డి, కులశేఖర్ రెడ్డి , జయుడు, చిన్నమల్లెపల్లి చంద్ర, జనార్ధన్, కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.